

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 385 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 25 ఫిబ్రవరి 2026 | వెల : 4/-

### డీజీపీ ఎదుట లొంగిపోయిన

# మావోయిస్టు అగ్రనేతలు

- దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డి
- మావోయిస్టు నేతలు అజ్ఞాతం వీడటంతో ముగిసిన దండకారణ్య పోరు



హైదరాబాద్

తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేత దేవ్‌జీ, బడే చొక్కారావు, మల్లా రాజిరెడ్డి, నూనె నర్సింహారెడ్డిలు ఉన్నారు. లొంగిపోయిన నలుగురు మావోయిస్టులకు డీజీపీ రివార్డు చెక్కులను అందించారు. దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సెక్రటరీగా ఉన్నారు. తిప్పిరి తిరుపతి జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వ్యక్తి. కోరుట్లలో ప్రాథమిక విద్య, - మిగతా3లో



### రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

- యుద్ధ నిర్ణయం రాజకీయమే కానీ సైనికులది కాదని వ్యాఖ్య
- ఇండో, యూఎస్ ట్రేడ్ ఒప్పందం రైతులకు వ్యతిరేకమని ఆరోపణ
- పార్లమెంట్‌ను పక్కన పెట్టి ట్రంప్‌తో మోదీ డీల్ చేశారంటూ విమర్శ
- లోక్‌సభలో మాట్లాడనివ్వలేదని ఆవేదన

### మున్సిపల్ ఎన్నికల తరహాలోనే

# పరిషత్ ఎన్నికలు

- తెలంగాణలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు
- కేంద్రంలో రిజర్వేషన్ల అంశం తేలాకే ముందుకు!
- మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండా, పరిషత్ ఎన్నికల అంశాలపై చర్చ
- బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానంపై కేంద్రం నిర్ణయానికై ఎదురుచూపు
- విషయం తేలితే పరిషత్ ఎన్నికలకు వెళ్లే అవకాశం



హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని అధికార కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా బీసీలకు కేటాయిస్తామన్న రిజర్వేషన్ల కల్పనపై కేంద్ర ప్రభుత్వం ఏదో ఒకటి తేల్చిన తర్వాతే మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రివర్గ సమావేశంలో అధికారిక ఎజెండాపై పరిషత్? ఎన్నికలతో పాటు మరికొన్ని రాజకీయ అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిసింది. బీసీ రిజర్వేషన్ల అంశంపై అసెంబ్లీ తీర్మానాన్ని, బిల్లును కేంద్రానికి పంపింది. దీనిపై కేంద్రం ఏం నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలని. అప్పటి వరకు జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించకుండా వేచి చూద్దామని సీఎం రేవంత్? ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ విషయంపై రాష్ట్ర మంత్రులు, ఇతర నాయకులు సీఎం మాటలకు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. తెలంగాణలోని మున్సిపల్ ఎన్నికల్లో - మిగతా3లో



# చైనా జే-20కి చెక్...

- రష్యా మోడ్రన్ స్టెల్త్ విమానాల వైపు భారత్ చూపు!
- ఐదో తరం స్టెల్త్ విమానాల కోసం భారత్ ప్రయత్నాలు!
- రష్యా సుఖోయ్ ఎస్‌యు-57 ఫైటర్ జెట్లపై భారత వాయుసేన ఆసక్తి
- ఆపరేషన్ సిందూర్ తర్వాత స్టెల్త్ టెక్నాలజీ ప్రాముఖ్యత గుర్తింపు
- చైనా జే-20కి పోటీగా వాయుసేనను ఆధునికీకరించే ప్రణాళిక
- స్వదేశీ ఏఎంసీఏ ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో మధ్యంతర పరిష్కారంగా పరిశీలన
- దాదాపు 40 విమానాల కొనుగోలుకు చర్చలు!



### కేరళమ్‌గా కేరళ రాష్ట్రం పేరు

- కేరళ పేరును 'కేరళం'గా మారుస్తూ కేంద్ర కేబినెట్ నిర్ణయం
- కేరళ ప్రతిపాదనకు ఆమోదం తెలిపిన కేంద్ర కేబినెట్

### రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు దూరంగా

# కేంద్ర గ్రాంట్లు




- రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు
- ఆశించిన దానిలో మూడో వంతూ రావడం లేదు
- బడ్జెట్ అంచనాలకు దూరంగా కేంద్ర గ్రాంట్లు
- ఏటా బడ్జెట్‌లో గ్రాంట్ల మొత్తాన్ని భారీగా అంచనా వేస్తూ వస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- ఆశించిన దానిలో మూడోవంతు కూడా రాని నిధులు

హైదరాబాద్

కేంద్రం నుంచి వస్తున్న గ్రాంట్లు బడ్జెట్ అంచనాలను ఏమాత్రం అందుకోవడం లేదు. ఏటా రాష్ట్ర బడ్జెట్‌లో గ్రాంట్ల మొత్తాన్ని భారీగా అంచనా వేస్తూ వస్తున్నారు. తీరా చూస్తే నిధులు మాత్రం ఆశించిన దానిలో మూడో వంతు కూడా రావడం లేదు. ఫలితంగా బడ్జెట్ అంచనాలకు దూరంగా ఉంటోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి పన్నుల్లో వాటాతో పాటు రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు వస్తుంటాయి. ఈ నిధులు వివిధ రూపాల్లో వస్తుంటాయి. ప్రతి ఐదేళ్లకు ఒకసారి కేంద్ర ఆర్థికసంఘం ఇచ్చే సిఫార్సులకు అనుగుణంగా రాష్ట్రాలకు కేంద్రం గ్రాంట్ల రూపంలో నిధులు ఇస్తుంది. స్థానిక సంస్థలకు ఇచ్చే నిధులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ కింద ఈ నిధులు ఉంటాయి. ఎన్నికల నిర్వహణ, తదితర షరతులకు లోబడి ఈ నిధులను కేంద్రం రాష్ట్రాలకు విడుదల చేస్తుంది. కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా కూడా రాష్ట్రాలకు నిధులు వస్తుంటాయి. ఆయా పథకాల నిబంధనలకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసే వాటాకు అనుగుణంగా కేంద్రం నిధులు ఇస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలు, అవసరాలను పరిగణలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం తన విచక్షణ మేరకు రాష్ట్రాలకు ప్రత్యేక గ్రాంట్ల రూపంలో - మిగతా3లో



### రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తది

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారు
- ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోం
- 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి
- బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు

ఆదిలాబాద్

ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం - మిగతా3లో



### అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు

- ఇరాన్‌తో ఉద్రిక్తతల నడుమ టాయిలెట్లతో తిప్పలు!
- అమెరికా యుద్ధనౌక జెరాల్డ్ ఫోర్డ్‌లో సమస్యలు
- నౌకలోని టాయిలెట్లు, మురుగునీటి వ్యవస్థ తరచూ విఫలం



### జయలలిత జయంతికి గుడ్‌న్యూస్

- కొత్త పార్టీపై శశికళ పరోక్ష సంకేతాలు
- తమిళనాడు మాజీ సీఎం జయలలిత 78వ జయంతి వేడుకలు
- తన స్నేహితురాలు జయలలితకు నివాళులర్పించిన శశికళ
- ఈ క్రమంలో కీలక వ్యాఖ్యలు

## అమెరికా అతిపెద్ద యుద్ధనౌకలో వింత కష్టాలు...



మధ్యప్రాచ్యంలో ఇరాన్‌తో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ, అమెరికా తన సైనిక శక్తిని పెద్ద ఎత్తున మోహరిస్తోంది. అయితే, ఈ కీలక సమయంలో ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ ఊహించని సమస్యలతో సతమతమవుతోంది. యుద్ధ సన్నాహాల కంటే ఎక్కువగా.. నౌకలోని మరుగుదొడ్ల వ్యవస్థ విఫలమవడం సుమారు 5,000 మంది సిబ్బందికి నరకం చూపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో, మధ్యప్రాచ్యంలో సైనిక శక్తిని ప్రదర్శించేందుకు ఈ నౌకను రంగంలోకి దించారు. గత ఏడాది జూన్‌లో సముద్రంలోకి వచ్చిన ఈ నౌక మోహరింపును ఇప్పటికే రెండుసార్లు పొడిగించారు. దీంతో సిబ్బంది దాదాపు 8 నెలలుగా సముద్రంలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. సాధారణంగా శాంతికాలంలో ఆరు నెలలకు మించి డెప్లాయ్‌మెంట్ (మోహరింపు) ఉండదు. ఇది మరో 11 నెలల వరకు కొనసాగితే, అమెరికా నేవీ చరిత్రలోనే అత్యంత సుదీర్ఘమైన నిరంతర డెప్లాయ్‌మెంట్‌గా రికార్డు సృష్టిస్తుందని రిటైర్డ్ రియర్ అడ్మిరల్ మార్క్ మాంట్‌గోమరీ వాల్ స్ట్రీట్ జర్నల్‌కు తెలిపారు. సుమారు 13 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.1.1 లక్షల కోట్లు) భారీ వ్యయంతో నిర్మించిన ఈ నౌకలో ఏర్పాటు చేసిన వాక్యూమ్ ఆధారిత ప్లంబింగ్ వ్యవస్థే ప్రధాన సమస్యగా మారింది. ఇందులో దాదాపు 650 టాయిలెట్లు ఉన్నాయి. ఏదైనా ఒక టాయిలెట్‌లో సమస్య వస్తే, ఆ సెక్షన్‌లోని అన్ని టాయిలెట్లు పనిచేయకుండా పోతున్నాయి. టీ–షర్టులు, తాళ్లు వంటి వస్తువులు పైపుల్లో ఇరుక్కుపోవడం, కొన్నిసార్లు టాయిలెట్ విడిభాగాలు ఊడిపోవడం వంటి కారణాలతో ఈ వ్యవస్థ తరచూ మొరాయిస్తోంది. జనవరిలో ఎన్‌పీఆర్ రిపోర్ట్ ప్రకారం, ఈ సమస్యలు మరింత తీవ్రమయ్యాయని తెలుస్తోంది. ఈ సాంకేతిక సమస్యల పరిష్కారానికి నావికా సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. లీక్‌లను అరికట్టేందుకు కొందరు సిబ్బంది రోజుకు 19 గంటల వరకు పనిచేస్తున్నట్లు సమాచారం. డెప్లాయ్‌మెంట్ గడువును పదేపదే పొడిగించడంతో సిబ్బంది శారీరకంగా, మానసికంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. నెలల తరబడి కుటుంబాలకు దూరంగా ఉండటం వారిని మరింత కుంగదీస్తోంది. నౌక కదలికలను రహస్యంగా ఉంచే 'ఘోస్ట్ మోడ్' కారణంగా బయటి ప్రపంచంతో సంప్రదింపులు కూడా పరిమితమయ్యాయి. ఈ ఒత్తిడితో విసిగిపోయిన కొందరు నావికులు, ఈ డ్యూటీ ముగిసిన వెంటనే నేవీని విడిచిపెట్టాలని భావిస్తున్నట్లు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌తో పాటు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరడంతో రెండు విమాన వాహక నౌకలు మోహరించినట్లు అయింది. ఈ అంతర్గత సమస్యలు సిబ్బంది నైతిక స్థైర్యంపై ప్రభావం చూపుతున్నప్పటికీ, నౌక యుద్ధ సామర్థ్యంపై ఎలాంటి ప్రభావం లేదని అధికారులు చెబుతున్నారు.

## 'జయలలిత జయంతికి గుడ్‌న్యూస్'




తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జయంతి వేళ ఆమె స్నేహితురాలు, అన్నాడీఎంకే బహిష్కృత నాయకురాలు వీకే శశికళ కీలక ప్రకటన చేశారు. జయలలిత జయంతి వేడుకలకు ముందు శుభవార్త వస్తుందని వ్యాఖ్యానించారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన నేపథ్యంలో శశికళ కొత్త రాజకీయ పార్టీని ప్రారంభిస్తారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో శశికళ తాజాగా చేసిన వ్యాఖ్యలకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. జయలలితకు నివాళులర్పించిన అనంతరం శశికళ చేసిన వ్యాఖ్యలు తాను కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నానని ఆమె పరోక్షంగా సంకేతాలు ఇచ్చినట్లు అయ్యింది. ఫిబ్రవరి 24 (మంగళవారం) తమిళనాడు మాజీ సీఎం జయలలిత జయంతి. ఈ క్రమంలో శశికళ అన్నాడీఎంకే వ్యవస్థాపకుడు, మాజీ సీఎం ఎంజీ రామచంద్రన్, జయలలిత స్మారక మందిరాల వద్ద పుష్పగుచ్చాలు పెట్టి నివాళులర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తన రాజకీయ అరంగేట్రం గురించి శశికళ పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. "ఈ రోజు అమ్మ (జయలలిత) పుట్టినరోజు సందర్భంగా ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమంలో శుభవార్త వస్తుంది. " అని వ్యాఖ్యానించారు.

### పార్టీ నుంచి సస్పెండ్

మాజీ సీఎం జయలలిత 2016 డిసెంబర్‌లో మరణించడంతో, అప్పట్లో ఆమె నెచ్చెలి శశికళ అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. అంతలోనే శశికళ అక్రమాస్తుల కేసులో జైలుకు వెళ్లారు. దీంతో ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాగా, తమిళనాడులో మరికొద్ది నెలల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫిబ్రవరి నెల ప్రారంభంలో శశికళ చెన్నైలో తన మద్దతుదారులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శశికళ సన్నిహితుడు అరసన్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాము చిన్నమ్మతోనే (శశికళ) ఉన్నామని, ఆమెకు అండగా నిలుస్తామని అరసన్ అన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో శశికళ ఏ నిర్ణయం తీసుకున్నా తాము అందుకు కట్టుబడి ఉంటామని తెలిపారు. తాను చిన్నప్పటి నుంచి వీకే శశికళ, ఆమె భర్త నటరాజన్‌కు చాలా నమ్మకమైన మద్దతుదారుడినని చెప్పారు. ఎప్పటికీ అలాగే కొనసాగుతానని స్పష్టం చేశారు. అయితే 2026లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలకు ముందు శశికళ తన మద్దతుదారులతో సమావేశం అవ్వడం, ఇతర పరిస్థితులను బట్టి ఆమె కొత్త పార్టీ పెట్టనున్నారని వార్తలు వినిపించాయి. అందుకు తగ్గట్లుగానే జయలలిత జయంతి నాడు శశికళ పరోక్ష సంకేతాలు ఇచ్చారు.

### మోదీ, అమిత్ షా నివాళులు

మరోవైపు, జయలలిత 78వ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ, కేంద్రహోం మంత్రి అమిత్ షా ఆమెకు నివాళులర్పించారు. జయలలిత సేవలను గుర్తు చేసుకున్నారు. తమిళనాడులో సంక్షేమ ఆధారిత పాలన, మహిళా సాధికారత, సమగ్రాభివృద్ధికి పాటుపడిన ఆకర్షణీయమైన నాయకురాలు, అత్యుత్తమ పాలనాదక్షత కలిగిన నేత జయలలిత అని మోదీ కొనియాడారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'జయలలితను ఆమె జయంతి సందర్భంగా స్మరించుకుంటున్నాం. ఆకర్షణీయ నాయకురాలిగా, అత్యుత్తమ పాలనాదక్షత కలిగిన నేతగా ఆమె ప్రజల హృదయాల్లో చోటు సంపాదించుకున్నారు. ఆమె జీవిత ప్రయాణం అపారమైన ధైర్యం, దృఢ సంకల్పంతో కూడుకున్నది. తమిళనాడు ముఖ్యమంత్రిగా మహిళా సాధికారత, సామాజిక న్యాయం, సమ్మిళిత అభివృద్ధిపై బలమైన సంకల్పంతో సంక్షేమ ఆధారిత పాలనను ఆమె కొనసాగించారు." అని మోదీ పేర్కొన్నారు.

### 'పేదల సంక్షేమం, మహిళల హక్కుల కోసం జయలలిత కృషి చేశారు'

అలాగే కేంద్ర హోం మంత్రి అమిత్ సైతం జయలలితకు నివాళులర్పించారు. ఈ క్రమంలో తమిళనాడులోని పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం జయలలిత చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. "తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, ప్రజానాయకురాలు జె. జయలలిత జయంతి సందర్భంగా ఆమెకు నా హృదయపూర్వక నివాళులు. పేదల సంక్షేమం, మహిళల సాధికారత కోసం ఆమె అంకితభావంతో కృషి చేశారు. తమిళనాడును అభివృద్ధి పథంలో నడిపించారు. ఆమె పరిపాలన ప్రయోజనాలు సమాజంలోని చివరి వ్యక్తికి కూడా చేరేలా చూసుకున్నారు. ప్రజా సేవ పట్ల ఆమె నిబద్ధత ఎప్పటికీ అందరికీ ప్రేరణగా ఉంటుంది." అని అమిత్ షా ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

# కేరళమ్‌గా కేరళ రాష్ట్రం పేరు

కేరళ రాష్ట్రం పేరును 'కేరళమ్'గా మార్చాలన్న ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు కేంద్ర మంత్రి మండలి మంగళవారం ఆమోదం తెలిపింది. నూతన పీఎంఓ కాంప్లెక్స్ 'సేవా తీర్థ్'లో ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన తొలి కేబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

'కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన తరువాత, భారత రాష్ట్రపతి 'కేరళ పేరు మార్పు బిల్లు, 2026'ను కేరళ రాష్ట్ర శాసనసభకు పంపిస్తారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్–3 ప్రకారం, కేరళ రాష్ట్రం తన అభిప్రాయాన్ని తెలియజేసేందుకు ఈ ప్రక్రియను చేపడతారు. కేరళ శాసనసభ అభిప్రాయాన్ని తెలుసుకున్న తర్వాత, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి సిఫారసుతో పార్లమెంట్?లో కేరళ పేరు మార్పు బిల్లు- 2026ను ప్రవేశపెడుతుంది' అని అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు.

వాస్తవానికి కేరళ పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ 2024 జూన్ 24న కేరళ శాసనసభ ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది. "మలయాళం భాషలో రాష్ట్రం పేరు 'కేరళం'. 1956 నవంబర్ 1న భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడ్డాయి. కేరళ పిరవి దినం కూడా నవంబర్ 1నే జరుగుతుంది. వాస్తవానికి స్వాతంత్ర్య పోరాట కాలం నుంచే మలయాళం మాట్లాడే వారందరికీ కలిపి 'ఐక్య కేరళం' కావాలనే డిమాండ్ బలంగా ఉండేది. అయితే రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్?లో మాత్రం 'కేరళ' అని నమోదు చేశారు. అందుకే ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నాం" అని 2024లో చేసిన ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

### రాష్ట్రాల పేర్లు ఇలా మార్చవచ్చా?

రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం, ఇప్పటికే ఉన్న రాష్ట్రాల పేర్లను మార్చే అధికారం పార్లమెంట్?కు ఉంటుంది. అయితే



ఇలాంటి బిల్లును రాష్ట్రపతి సిఫారసు లేకుండా పార్లమెంట్?లో ప్రవేశపెట్టడానికి వీల్లేదు. అంతేకాదు సంబంధిత రాష్ట్ర శాసనసభకు ఆ బిల్లును పంపి నిర్ణీత సమయంలోగా అభిప్రాయాలను కోరాల్సి ఉంటుంది. అయితే ఇప్పటికే కేరళ రాష్ట్రం పేరు మార్పు అంశాన్ని కేంద్ర హోం మంత్రిత్వశాఖ పరిశీలించింది. కేంద్ర హోం మంత్రి అమిత్? షా ఆమోదంతో డ్రాఫ్ట్ కేబినెట్ నోట్?ను న్యాయవ్యవహారాల శాఖ, శాసన సభ విభాగాలకు, న్యాయమంత్రిత్వ శాఖలకు పంపారు. వారు కూడా ఈ ప్రతిపాదనకు తమ సమ్మతిని తెలియజేశారు.

### కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

మంగళవారం కేంద్ర కేబినెట్ కేరళ పేరు మార్పుతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దేశవ్యాప్తంగా బాలికలందరికీ ఉచితంగా హెచ్?పీవీ వ్యాక్సినేషన్ చేయించాలని తీర్మానించింది. అలాగే 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా గర్దాసిల్ ఇంజెక్షన్ ఇవ్వాలని నిర్ణయించింది. మరోవైపు శ్రీనగర్?లో రూ.1667 కోట్లతో ఎయిర్?పోర్ట్ నిర్మాణానికి, రూ.1667 కోట్లతో అహ్మదాబాద్ మెట్రో విస్తరణకు ఆమోదం తెలిపింది. అలాగే విద్యుత్ రంగంలో సంస్కరణలు చేపట్టాలని నిర్ణయించింది.

### కేరళన్, కేరళైట్ పదాల మాటేమిటి?

కేరళ పేరును కేరళంగా మార్చడంపై కాంగ్రెస్ నేత శశిథరూర్ తనదైన రీతిపై స్పందించారు. రాష్ట్రం పేరును మారిస్తే అక్కడి ప్రజలను పిలిచే 'కేరళైట్?', 'కేరళన్?' లాంటి పదాల పరిస్థితి ఏమిటని సరదాగా ప్రశ్నించారు. 'కేరళం' వాసులను ఇకపై ఏమని పిలవాలి? అని చమత్కరించారు. వాస్తవానికి దీనిని కేబినెట్ నిర్ణయానికి ముందే ఎక్స్? వేదికగా ఆయన ఓ పోస్టు పెట్టారు. "ఇదంతా మంచిదే. కానీ ఇంగ్లీష్? మాట్లాడే మనలాంటి వారికి కోసం, భాషకు సంబంధించిన ఓ ప్రశ్న వేస్తాను. కేరళ ప్రజలను 'కేరళైట్'?, 'కేరళన్'? అనే పదాలతో పిలుస్తారు. రాష్ట్రం పేరును కేరళం అని మారిస్తే, అప్పుడు అక్కడి ప్రజలను 'కేరళమైట్' అంటారు. ఇదోదే సూక్ష్మజీవి పేరులా ఉంది. ఇక 'కేరళమియన్?' అంటే ఏదో అరుదైన ఖనిజం పేరులా అనిపిస్తోంది. ఈ పేరు మార్పు వల్ల పుట్టుకొచ్చే కొత్త పదాల కోసం కేరళ ముఖ్యమంత్రి ఓ పోటీని నిర్వహించాలేమో!"

### రాజాజీ విగ్రహం ఏర్పాటుపై హర్షం

మరోవైపు సోమవారం రాత్రి శశిథరూర్?, రాష్ట్రపతి భవన్?లో సి.రాజగోపాలాచారి (రాజాజీ) విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్ గణతంత్ర రాజ్యంగా మారకముందు, (రాష్ట్రపతి పదవి ఏర్పడక ముందు) గవర్నర్ జనరల్‌గా పనిచేసిన ఏకైక భారతీయుడు రాజాజీ అని ఆయన గుర్తు చేశారు. విద్యార్థి దశ నుంచే ఆయన స్వతంత్ర పార్టీ సిద్ధాంతాలకు తాను బలమైన మద్దతుదారుడనని చెప్పారు. ప్రభుత్వ జోక్యం వంటగది, పడకగది, గ్రంథాలయాల వరకు ఉండకూడదనే ఆయన దృఢమైన భావాలను శశిథరూర్ కొనియాడారు. నేడు ఆయనను అనుసరించేవారు తక్కువ మంది ఉండడం విచారకరమని వ్యాఖ్యానించారు.

# రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా అమెరికాతో ట్రేడ్ డీల్

యుద్ధ నిర్ణయాల నుంచి అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల వరకు అన్ని అంశాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ భద్రత, రైతుల ప్రయోజనాలు, పార్లమెంటరీ వ్యవస్థ అన్నీ ప్రమాదంలో పడుతున్నాయని అన్నారు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్ వేదికగా జరిగిన రైతు మహాచౌపాల్ సభలో పాల్గొన్న రాహుల్, ఈ మేరకు కేంద్ర ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు.

### ప్రధాని స్పందించలేదు: రాహుల్

మాజీ ఆర్మీ చీఫ్ ఎంఎం నరవణే తన పుస్తకంలోని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన రాహుల్, చైనా ట్యాంకులు సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు ఆదేశాల కోసం రక్షణ మంత్రికి ఫోన్ చేసినా స్పందన రాలేదని నరవణే రాశారని చెప్పారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఎవరూ స్పందించలేదని ఆయన పేర్కొన్నారని తెలిపారు. చివరికి యుద్ధ నిర్ణయం ప్రధాని తీసుకోవాల్సి ఉన్నప్పటికీ, అప్పటి ప్రధాని స్పందించలేదని, ఆర్మీ చీఫ్‌ను ఒంటరిగా వదిలేశారని రాహుల్ వ్యాఖ్యానించారు. యుద్ధం చేయాలా వద్దా అన్నది రాజకీయ నిర్ణయమని, అది సైన్యానికి మోపలేమని స్పష్టం చేశారు.

### వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా అమెరికాతో ఒప్పందం!

ఇక ఇండో–- యూఎస్ ట్రేడ్ ఒప్పందంపై కూడా ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకమని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేలా ఉందని చెప్పారు. ఐదు నెలల పాటు



వ్యవసాయ ఉత్పత్తుల అంశం కారణంగా ఈ ఒప్పందం నిలిచిపోయిందని, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రభుత్వం కూడా అంగీకరించలేదని పేర్కొన్నారు. అయినప్పటికీ ప్రధాని నరేంద్ర మోదీ పార్లమెంట్ నుంచి బయటకు వెళ్లి నేరుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్?కు ఫోన్ చేసి ఒప్పందానికి సిద్ధమని చెప్పారని ఆరోపించారు.

### ఎప్‌స్టీన్ ఫైళ్ల వెనుక అనుమానాలు

"నాలుగు నెలలు ఏమీ జరగలేదు. ఒక్కసారిగా ప్రధాని కాల్ చేసి రైతులను అమ్మేశారు. గార్మెంట్ రంగాన్ని కూడా నష్టపరిచారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారు" అంటూ విమర్శించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రధానికి సవాల్ విసిరారు. అమెరికాలో ఎప్?స్టీన్? కేసుకు సంబంధించిన లక్షల ఫైళ్లు ఉన్నాయని, అవి వెలుగులోకి రాకపోవడం వెనుక కూడా అనేక అనుమానాలు ఉన్నాయని రాహుల్ అన్నారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా ఎక్కడ చూసినా అదానీ పేరే వినిపిస్తోందని, ఆ సంస్థ కేవలం కంపెనీ కాదని, బీజేపీ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలా మారిందని ఆరోపించారు. "అమెరికా సుప్రీం కోర్టు నిర్ణయం తర్వాత ఇతర దేశాలు యూఎస్?తో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేసుకోవాలని నిర్ణయించు కున్నాయి. కానీ ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఈ వేదిక నుంచి నేను మోదీని సవాలు చేస్తున్నా. అమెరికా సుప్రీంకోర్టు ఈ ఒప్పందంపై తీర్పు ఇచ్చిన తర్వాత, అమెరికాతో ఒప్పందాన్ని రద్దు చేయండి. ట్రంప్ ఒత్తిడి కారణంగా ఆయన ఒప్పందాన్ని రద్దు చేయలేరు. భారత్?లో అత్యధిక జనాభా, అత్యధిక డేటా ఉంది. కానీ ప్రధాని మోదీ మన డేటా మొత్తాన్ని అమెరికాకు ఇచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీపై ఒత్తిడి లేకపోతే, ఆయన ఇలా చేసి ఉండేవారు కాదు. తన ఇమేజ్‌ను, రాజకీయ భవిష్యత్తును కాపాడుకోవడానికి ఆయన భారతదేశాన్ని అమ్మేశారు" అని రాహుల్ ఆరోపించారు.

### ప్రజలతో కలిసి పోరాటం

పార్లమెంటరీ వ్యవస్థపై కూడా రాహుల్ గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది తొలిసారి లోక్‌సభ ప్రతిపక్ష నేతకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వలేదని తెలిపారు. లోక్‌సభ లో ప్రసంగం ప్రారంభించగానే అడ్డుకున్నారని, తన మాట వినిపించనివ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలు, జాతీయ భద్రత, ప్రజాస్వామ్య వ్యవస్థ అంశాల్లో కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. దేశ ప్రయోజనాల కంటే వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాలు ముందుకు రావొద్దని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు.

# చైనా జే-20కి చెక్...

భారత వాయుసేన (ఐఏఎఫ్) తన సామర్థ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే దిశగా కీలక యోచనలు చేస్తోంది. ఇటీవలే జరిగిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత, రష్యాకు చెందిన ఐదో తరం స్టెల్త్ ఫైటర్ జెట్ 'సుఖోయ్ ఎస్‌యూ–57' కొనుగోలుపై రక్షణ వర్గాల్లో చర్చలు మళ్లీ ఊపందుకున్నాయి. చైనా, పాకిస్థాన్ నుంచి ఎదురయ్యే సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు ఈ అత్యాధునిక యుద్ధ విమానాలను సమకూర్చుకోవాలని భారత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ ఒప్పందం కార్యరూపం దాల్చితే, వాయుసేన సుమారు 40 ఎస్‌యూ–57 జెట్లను ఆర్డర్ చేసే అవకాశం ఉందని సమాచారం. గత ఏడాది పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ వాయుసేనతో జరిగిన గగనతల పోరాటాలు భారత రక్షణ వ్యూహకర్తలకు కొత్త పాఠాలు నేర్పాయి. ఆధునిక యుద్ధ తంత్రంలో ఫైటర్ జెట్లు నేరుగా తలపడే డాగ్‌ఫైట్ కన్నా, శత్రువు కంటపడకుండా దాడి చేసే స్టెల్త్ టెక్నాలజీకే ప్రాధాన్యత పెరిగిందని స్పష్టమైంది. ఈ నేపథ్యంలో, రాడార్లకు చిక్కని ఐదో తరం యుద్ధ విమానాల ఆవశ్యకతను ఐఏఎఫ్ గుర్తించింది. ఇప్పటికే చైనా జే–20 పేరుతో సొంతంగా స్టెల్త్ ఫైటర్‌ను అభివృద్ధి చేసింది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ పాకిస్థాన్‌కు కూడా అందే అవకాశం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో, భారత్ వేగంగా స్పందించాల్సిన అవసరం ఏర్పడింది.

### ఎస్‌యూ–57 ప్రత్యేకతలు ఏంటి?

రష్యా అభివృద్ధి చేసిన ఎస్‌యూ–57 ఒక శక్తివంతమైన ఐదో తరం మల్టీరోల్ స్టెల్త్ ఫైటర్. శత్రు రాడార్లను ఏమార్చేలా ప్రత్యేకమైన ఎర్‌ఫ్రేమ్ డిజైన్, రాడార్ తరంగాలను శోషించుకునే మెటీరియల్స్‌తో దీనిని నిర్మించారు. సూపర్‌క్రూయిజ్



సామర్థ్యం (ఆఫ్టర్‌బర్నర్ అవసరం లేకుండానే సూపర్‌సానిక్ వేగంతో ప్రయాణించడం), అడ్వాన్స్‌డ్ సెన్సార్ ఫ్యూజన్ వంటి అత్యాధునిక ఫీచర్లు ఇందులో ఉన్నాయి. గగనతలం నుంచి గగనతలానికి, భూమిపైకి క్షిపణులను ప్రయోగించే సత్తా దీని సొంతం.

### మధ్యంతర పరిష్కారంగానే..

భారత్ సొంతంగా 'అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్' (ఏఎంసీఏ) పేరుతో ఐదో తరం ఫైటర్ జెట్‌ను అభివృద్ధి చేస్తోంది. అయితే దీని తొలి ప్రయోగాత్మక ఫ్లైట్ 2028–29లో జరిగి, 2035 నాటికి గానీ వాయుసేనలోకి పూర్తిస్థాయిలో చేరే అవకాశం లేదు. ఈ సుదీర్ఘ కాలంలో ఏర్పడే వ్యూహాత్మక అంతరాన్ని పూడ్చడానికే ఎస్‌యూ–57 జెట్లను ఒక 'బ్రిడ్జింగ్' పరిష్కారంగా భారత్ చూస్తోంది. గత ఏడాది జరిగిన ఏరో ఇండియా 2025లో రష్యా ఈ విమానాన్ని ప్రదర్శనకు ఉంచింది. అయితే, ప్రస్తుతానికి ఈ కొనుగోలుపై ఎలాంటి అధికారిక ఒప్పందం జరగలేదని, కేవలం చర్చల దశలోనే ఉందని రక్షణ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు దూరంగా కేంద్ర గ్రాంట్లు

-మొదటిపేజీ తరువాయి

నిధులు ఇస్తూ ఉంటుంది. దాంతో పాటు స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థలకు కూడా కేంద్రం నుంచి గ్రాంట్లు వస్తుంటాయి. రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉండే యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలు, తదితరాలకు ఈ రూపంలో నిధులు ఇస్తారు. వివిధ రకాలుగా వచ్చే గ్రాంట్ల మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా బడ్జెట్?లో పొందుపరుస్తారు. ఆర్థిక సంవత్సరంలో కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో ఏ మేరకు వచ్చే అవకాశం ఉందో అంచనా వేసి, బడ్జెట్ ప్రతిపాదనలను సిద్ధం చేస్తారు. గ్రాంట్ల విషయంలో అంచనాలకు చాలా దూరంగా ఉంటోంది. బడ్జెట్?లో అంచనా వేసే మొత్తంలో మూడో వంతు కూడా కేంద్రం నుంచి రావడం లేదు.




### బడ్జెట్‌లో గ్రాంట్లు సగానికి తగ్గింపు

2021-22 బడ్జెట్?లో అంచనా వేసిన గ్రాంట్ల మొత్తం రూ.38,669 కోట్లు కాగా, కేంద్రం నుంచి అందులో 22 శాతం మేర రూ.8,619 కోట్లు రాష్ట్రానికి వచ్చాయి. 2022-23లో గ్రాంట్ల రూపంలో రూ.41,002 కోట్లు వస్తాయని అంచనా వేశారు. కానీ కేంద్రం నుంచి వచ్చిన మొత్తం రూ.13,179 కోట్లు మాత్రమే. అంచనాలో 32 శాతంగా ఉంది. 2023-24 లో అంచనా వేసిన గ్రాంట్ల మొత్తం రూ.41,259 కోట్లు అయితే, కేంద్రం నుంచి అందులో 23 శాతం మేర రూ.9,729 కోట్లు వచ్చాయి. 2024-25 బడ్జెట్?లో గ్రాంట్ల అంచనాను సగానికి తగ్గించారు. రూ.21,636 కోట్ల అంచనా వేస్తే కేంద్రం అందులో 36 శాతం రూ. 7,913 కోట్లు రాష్ట్రానికి ఇచ్చింది. బడ్జెట్?లోనే భారీగా తగ్గించినప్పటికీ వచ్చిన మొత్తం కనీసం 40 శాతం కూడా దాటలేదు.

### రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2025-26 బడ్జెట్?లో కూడా గ్రాంట్ల అంచనా పరిమితంగానే ఉంది. రూ.22,782 కోట్లు కేంద్రం నుంచి గ్రాంట్ల రూపంలో వస్తాయని అంచనా వేస్తే జనవరి నెలాఖరు వరకు అందులో కేవలం 18 శాతానికి పైగా రూ.4,213 కోట్లు మాత్రమే వచ్చాయి. మిగిలిన రెండు నెలల్లో ఏ మేరకు వస్తాయో చూడాలి. ఇటీవల కేంద్ర బడ్జెట్ సందర్భంగా 16వ ఆర్థిక సంఘం నివేదికను ప్రవేశపెట్టారు. రానున్న ఐదు ఆర్థిక సంవత్సరాలు ఆ నివేదిక ప్రకారమే రాష్ట్రాలకు గ్రాంట్ల రూపంలో నిధులు రానున్నాయి. ఈసారి ఆర్థిక సంఘం కొన్ని మార్పులు, చేర్పులు చేసింది. వివిధ రూపాల్లో రాష్ట్రానికి వచ్చే అవకాశం ఉన్న నిధులకు సంబంధించి ప్రభుత్వానికి స్పష్టత వచ్చింది. వాటన్నింటిని పరిగణలోకి తీసుకొని బడ్జెట్?లో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్ల మొత్తాన్ని పొందుపరచనున్నారు.

# రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో..
# నువ్వు చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తది

-మొదటిపేజీ తరువాయి

చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు.

కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు. మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీలలోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు. అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో




ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారు' అని కేటీఆర్ చెప్పారు. 'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు. 'నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.

# అరచేతిలో తెగిన కత్తి
# కామినేని ఆస్పత్రిలో
# 'ఛత్రపతి శివాజీ' పాట వినిపిస్తూ సర్జరీ!

ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నెత్తుటి తిలకం దిద్దుదామనుకుని ఓ యువకుడు చేతికి గాటు పెట్టుకోవడంలో పొరపాటున అరి చేతికి లోతు గాయమైంది. వేలి నరాలు అరచేతి వరకు తెగిపోయేలా చేసింది. హైదరాబాద్ నగరానికి చెందిన 26 ఏళ్ల యువకుడు ఓ ఈవెంట్?లో భాగంగా ఓ పాఠశాలలో విద్యార్థులకు కల్చరల్? యాక్టివీటిస్?లో భాగంగా ప్రదర్శన ఇస్తున్నాడు. 'శూర్ వీర్' అనే పాటలో శివాజీ చిత్రపటానికి తిలకం దిద్దే ఉద్వేగ భరిత సన్నివేశంలో కత్తితో చేతికి చిన్న గాటు పెట్టి నెత్తుటి తిలకం దిద్దాలని భావించాడు. కానీ కత్తి చాలా పదునుగా ఉండడంతో కుడిచేతి చిటికెన వేలు క్రింది భాగంలో లోతుగా అంటే సగం అరచేతి వరకు తెగింది. చిటికెన వేలు, పక్కన వేలుకు వెళ్లే నరాలు, రక్తనాళాలు కట్? అయ్యి తీవ్ర రక్తస్రావం అయ్యింది. చేతివేళ్లు క్రమంగా స్పర్శ కోల్పోవడంతో పాటు పని చేయలేదు. యువకుడు వెంటనే కామినేని ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎల్బీనగర్?లోని కామినేని ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ రికన్స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ బి. కృష్ణ చైతన్య వెల్లడించారు.

### ఉద్వేగ భరిత పాటకు

ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన ఓ యువకుడు గత కొన్నేళ్లుగా వృత్తి రీత్యా ప్రైవేట్ స్కూళ్లలో కరాటే ట్రైనర్?గా పని చేస్తున్నాడు. వృత్తి నిర్వహణలో భాగంగా ఈ నెల 14న సాయంత్రం ఒక పాఠశాలలో ప్రదర్శన ఇస్తూ, శూర్ వీర్ అనే ఉద్వేగ భరిత పాటకు శివాజీ చిత్రపటానికి నెత్తుటి తిలకం దిద్దే సమయంలో దురదృష్టవశాత్తు అతడి అర చేతికి లోతైన గాయం అయింది. తీవ్రమైన బ్లీడింగ్?తో వెంటనే కామినేని



ఆస్పత్రి ఎమర్జెన్సీకి వచ్చారు.

### ఆక్సిజన్ శాతం తగ్గిపోయింది

వెంటనే కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ రికన్?స్ట్రక్టివ్ సర్జన్ డాక్టర్ కృష్ణ చైతన్య పరిశీలించారు. అతని కుడి చేతి రెండు వేళ్ల కదలికలు పూర్తిగా ఆగిపోయాయి. వేళ్లలోని నరాలు కట్? కావడంతో రెండు వేళ్లలో రక్తం ఆక్సిజన్ శాతం కూడా తగ్గిపోయింది. స్పర్శ సంబంధిత నరాలు కూడా తెగిపోవడంతో రెండు వేళ్లకు ఎలాంటి చలనం లేకుండా పోయింది. వెంటనే అతడిని వైద్యసిబ్బంది ఆపరేషన్ థియేటర్?కు తరలించారు. వేలులోని నరాలు, రక్తనాళాలు, నొప్పి, ఉష్ణోగ్రత వంటి భావనలను మెదడుకు పంపే సున్నితమైన నాళాలు, అలాగే చిన్న వేలుకు రక్తం సరఫరా చేసే దమనులకు సర్జరీ చేసి మరమ్మతు చేశారు.

"ఆపరేటింగ్ మైక్రోస్కోప్ కింద సున్నితమైన రక్తనాళాలు, నరాలను మానవ వెంట్రుక కంటే సన్నని సూచర్?తో కుట్లు వేశాం. ఈ సర్జరీకి సాంకేతికంగా సూపర్ మైక్రో సర్జరీ అంటారు. శస్త్రచికిత్స ప్రారంభించే ముందు, అతడు ఈవెంట్? వేదికపై ఏ పాటకు ప్రదర్శన ఇస్తున్నాడో అడిగి తెలుసుకున్నాం. అతను "శూరవీర్" పాటకు ప్రదర్శన ఇస్తున్నానని, ఆ సంఘటనకు ముందు ఆ పాట తనను భావోద్వేగానికి గురి చేసిందని చెప్పాడు. అందువల్ల, అతని ఆందోళన మొత్తం తగ్గించి, ధైర్యం పెంచేందుకు అదే పాటను ప్లే చేస్తూ సర్జరీని ప్రారంభించాం. శస్త్ర చికిత్స అనంతరం అతను చేతి వేళ్లకు స్పర్శ రావడంతో నొప్పి తెలియడం ప్రారంభమైంది. దీంతో చిన్నవేలులో రక్త ప్రసరణను మళ్లీ పునరుద్ధరించగలిగాం. ఇదంతా ప్రమాదం జరిగిన వెంటనే ఆస్పత్రికి రావడం వల్ల చేతి వేళ్లను కోల్పోకుండా సర్జరీ చేసి పెద్ద ప్రమాదాన్ని నివారించగలిగాం." ఈ రకమైన ప్రమాదాలు జరగడం తరచుగా చూస్తూ ఉంటామని వైద్యులు తెలిపారు. కానీ కొన్ని సందర్భాల్లో ఇలాంటి ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే శస్త్రచికిత్స అందకపోతే చేతివేళ్లను కోల్పోవాల్సి ఉంటుందన్నారు. అందుకే ప్రమాదాలు జరిగిన వెంటనే ఆస్పత్రికి రావాలని డాక్టర్లు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల తరహాలోనే పరిషత్ ఎన్నికలు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పరిషత్? ఎన్నికల్లోనూ అదే జోరు, ఉత్సాహాన్ని కొనసాగించేలా మంత్రులంతా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల 3 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం (జూన్? 2) వరకు ప్రతిరోజు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని చర్చించినట్లు తెలిసింది. ప్రతి ప్రభుత్వ శాఖలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నివేదిక తయారు చేయాలని సూచించినట్లు తెలిసింది. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా ఈ కార్యక్రమాలు రూపొందించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు పార్టీ వర్గాల సమాచారం.

### మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు

సీఎస్ రామకృష్ణారావు దీనిపై వివరాలను మంత్రివర్గానికి ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ నివేదికలను పరిశీలించి ఎలాంటి కార్యక్రమాలను ఏ రకంగా చేపట్టాలో అధ్యయనం చేయాలని మంత్రులు ఉత్తమ్ ?కుమార్? రెడ్డి, శ్రీధర్ ?బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. రానున్న మంత్రివర్గ సమావేశానికి ఈ ఉపసంఘం నివేదికను తయారు చేసి ఇవ్వాలని సూచించనట్లు తెలిసింది.

### కేంద్రం సమాధానానికి ఎదురుచూపు

తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి బిల్లులు ఆమోదం పొందినప్పటికీ ఈ బిల్లు చట్టరూపం దాల్చేందుకు రాష్ట్రపతికి చేరింది. బీసీలకు విద్య, ఉద్యోగ, ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్? కల్పించాలనేదే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. అయితే దీనికి రాష్ట్రపతి ఇంకా ఆమోదముద్ర వేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేసేందుకు ప్రయత్నించినా హైకోర్టు స్టే ఇచ్చింది. దీంతో ఈ ప్రక్రియ మరింత కష్టంగా మారింది.

ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస పార్టీ సత్తా చాటింది. 84 సీట్లను కాంగ్రెస్? కైవసం చేసుకోగా, బీఆర్?ఎస్? 17 స్థానాలతో సరిపెట్టుకుంది. అయితే బీజేపీ కేవలం ఒకే స్థానంలో విజయం సాధించింది. మరో మూడు చోట్ల స్వతంత్ర అభ్యర్థులు ఛైర్మన్లుగా ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా 116 మున్సిపాలిటీలకు ఫిబ్రవరి 11న ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చే సమయానికి 90 స్థానాల్లో వివిధ పార్టీలు స్పష్టమైన మెజారిటీ కనబరచగా, 36 స్థానాల్లో హంగ్? పరిస్థితి నెలకొంది. వివిధ పార్టీల మధ్య పొత్తులు ఏర్పడంతో, స్వతంత్ర అభ్యర్థుల మద్దతు వల్ల చాలా చోట్ల ఛైర్? పర్సన్లు ఎన్నికయ్యారు. ఈ రకంగా మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్? జిల్లా పరిషత్? ఎన్నికల్లోనూ తన బలాన్ని నిరూపించేందుకు అడుగులు వేస్తోంది.

## డీజీపీ ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు

-మొదటిపేజీ తరువాయి

కరీంనగర్‌లో ఇంటర్ విద్యాభ్యాసం పూర్తి చేశారు. ఇంటర్ చేసేటపుడు విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితులయ్యారు. కరీంనగర్, కోరుట్ల ఆర్ఎస్‌యూ అధ్యక్షుడిగా పనిచేసిన తిరుపతి 1978లో జగిత్యాల జైత్రయాత్రతో ఆకర్షితుడయ్యాడు. అనంతరం1982లో సీపీఐఎంఎల్ పీపుల్స్ వార్‌లో చేరి 1984లో గణపతి సూచనలు చేయగా తిరుపతి, మల్లా రాజిరెడ్డి దండకారణ్యానికి వెళ్లారు.

### సెంట్రల్ మిలిటరీ కమిషన్

మహారాష్ట్ర దండకారణ్యంలో దేవ్‌జీ అజ్ఞాత జీవితం గడిపారని డీజీపీ పేర్కొన్నారు. తిరుపతి గడ్చిరోలి జిల్లా కార్యదర్శిగా దేవ్‌జీ పనిచేశాడని 2001లో సెంట్రల్ కమిటీ కార్యదర్శిగా పదోన్నతి పొందినట్లు తెలిపారు. మావోయిస్టు సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడిగా నియమితులయ్యి 2017లో సెంట్రల్ మిలిటరీ కమిషన్ పూర్తి ఇన్‌ఛార్జ్‌గా బాధ్యతలు చేపట్టినట్లు ఆయన వివరించారు. మల్లోజుల వేణుగోపాల్ బయటకు వచ్చాక మావోయిస్టు అధికార ప్రతినిధిగా దేవ్‌జీ వ్యవహరించారని, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ ఇన్‌ఛార్జ్‌గా దేవ్‌జీ వ్యవహరిస్తున్నారని డీజీపీ వెల్లడించారు.

### రాజిరెడ్డిది మంథని శాస్త్రపల్లి గ్రామం

మల్లా రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారని ఆయన స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం శాస్త్రపల్లి గ్రామమని తెలిపారు. మల్లా రాజిరెడ్డిది వ్యవసాయ కుటుంబ నేపథ్యమన్న డీజీపీ 1975లో పెళ్లి తర్వాత భార్య రత్నమ్మతో అజ్ఞాతంలోకి వెళ్లారన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 1998లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో రత్నమ్మ చనిపోయారని అన్నారు. మల్లా రాజిరెడ్డి 1974లో ఆర్ఎస్‌యూలో చేరి కిషన్‌జీ మావోయిస్టు సిద్ధాంతాల పట్ల ఆకర్షితుడయ్యారన్నారు. 1980లో సీపీఐఎంఎల్ పీడబ్ల్యూ ప్రారంభించాక బొగ్గు గనుల ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి కృషి చేసినట్లు తెలిపారు.

### జైలు నుంచి తప్పించుకుని

1988లో ఆదిలాబాద్ జైలు నుంచి మల్లా రాజిరెడ్డి తప్పించుకున్నారని అక్కడ మంగీ సారథ్యంలో ఈయన పనిచేసినట్లు డీజీపీ తెలిపారు. గడ్చిరోలిలో డివిజనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేసిన రాజిరెడ్డి 1987లో దండకారణ్య కమిటీ తొలి కార్యదర్శిగా ఎదిగి 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. 2001లో సౌత్, వెస్ట్ రీజినల్ బ్యూరో ఇన్‌ఛార్జ్‌గా రాజిరెడ్డిని నియమించారని, 2007లో పొలిట్ బ్యూరో సభ్యుడిగా, 2007లో కేరళలో అరెస్టై, 2009లో విడదల్యాయక మళ్లీ అజ్ఞాతవాసం బాట పట్టినట్లు వివరించారు. 2010-16 మధ్య సీవోబీ స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా, 2017లో ఒడిశా రాష్ట్ర కమిటీ కార్యదర్శి, 2022 నుంచి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ ఇన్‌ఛార్జ్‌గా పనిచేశారని వెల్లడించారు. "మేం ప్రజల సమస్యలపై వారి తరఫున కలిసి పనిచేస్తాం. పార్లమెంటరీ వ్యవస్థలోకి వెళ్లాలనేది మా ఉద్దేశం కాదు. ప్రజల సమస్యలపై జరిగే పోరాటాలను సంఘటితం చేయడం కోసం చట్ట పరిధిలో పనిచేయాలని లోతుగా ఆలోచించాం. అవకాశం ఉన్నప్పుడల్లా ప్రజల పోరాటాలకు మద్దతుగా నిలబడతామని హామీ ఇస్తున్నాం. మావోయిజం మాత్రం ఎప్పటికీ ముగిసిపోదు. ప్రపంచవ్యాప్తంగా అది అభివృద్ధి చెందుతూనే ఉంటుంది" తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాల పునరావాస పథకం ప్రకారం, వీరికి లభించే మొత్తం రూ. 90 లక్షల నగదు బహుమతిని చెక్కుల రూపంలో చెల్లిస్తారు. అలాగే తెలంగాణ పోలీసు శాఖ, తెలంగాణ ప్రభుత్వ పునరావాస పథకం కింద వీరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను తక్షణమే అందిస్తామని డీజీపీ తెలిపారు.

## రైతుభరోసా 5 సార్లు ఇవ్వాల్సి ఉంటే రెండు సార్లు ఎగనామం.. మీరు దివానా గాళ్లని ఒప్పుకుంటున్నరా రేవంత్ రెడ్డి..?

రైతుభరోసా ఇవ్వకుండా ఉండటానికి మేమేమ్నా దివానాగాళ్లమా అని ఎన్నికల ముందు చెప్పిన ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి.. ఇప్పుడు తాము దివానాగాళ్లమని ఒప్పుకుంటున్నట్టేనా..? అని బీఆర్ఎస్ నాయకుడు, రెడ్కో మాజీ చైర్మన్ వై.సతీష్ రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయమై ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ బుద్ధి ఏంటో తెలుసు కాబట్టే.. వాళ్లు వస్తే రైతుబంధుకు రాం రాం అంటారని.. ఎన్నికల సమయంలోనే తెలంగాణ జాతిపిత కేసీఆర్ స్పష్టంగా చెప్పారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు అదే పని చేస్తోందని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే ఎకరానికి ఏడాదికి రూ.15వేలు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి.. రూ.15 వేలు కాదు కదా.. కనీసం కేసీఆర్ ఇచ్చినట్టుగా రూ.10 వేలు కూడా ఇవ్వకుండా ఎగ్గొట్టారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇప్పటి వరకు మొత్తం ఐదు సార్లు రైతుభరోసా ఇవ్వాల్సి ఉంటే.. కేవలం ఒకసారి మాత్రమే రైతుభరోసా ఎకరానికి ఏడాదికి రూ.12 వేలు ఇచ్చారన్నారు . 2023-24 యాసంగి రైతుబంధు కోసం కేసీఆర్ సర్కారు నిధులు సమకూర్చి పెట్టి వెళితే.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటిని కాంట్రాక్టర్లకు ఇచ్చిందని ఆరోపించారు. డిసెంబర్‌లో ఇవ్వాల్సిన రైతుబంధు.. మే నెల వరకు ఇచ్చారని... అప్పుడు కూడా లోక్ సభ ఎన్నికలు ఉండటంతో ఇచ్చారని చెప్పారు. 2024 వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టారని తెలిపారు. ఇక 2024-25 యాసంగికి మూడెకరాల వరకు ఇచ్చి మిగతా వారికి ఎగ్గొట్టారని వివరించారు. ఆ తర్వాత 2025 వానాకాలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు లేదా సర్పంచ్ ఎన్నికలు పెట్టాలనే ఉద్దేశంతో మొటిసారి రైతుభరోసా ఇచ్చారన్నారు. ఇప్పుడు యాసంగి పంటకు వచ్చే సరికి మళ్లీ ఎగనామం పెట్టారని అన్నారు. దానికి కూడా శాటిలైట్ సర్వే అని.. సాగు చేసిన వారికే రైతు భరోసా అని కొర్రీలు పెట్టడంపైనా వై.సతీష్ రెడ్డి మండిపడ్డారు.

# నాగర్ కర్నూల్ లో కులంకారానికి బలైన చిన్నారికి నివాళులర్పించిన ఉప్పల్ బీసీ నేతల నివాళులు..

పసి బిడ్డను హత్యచేసిన అగ్రకుల దురహంకారులను కఠినంగా శిక్షించాలి..
బీసీ జేఏసీ నేత నే ర్ధం భాస్కర్ గౌడ్





**ఉప్పల్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ లో కులోన్మాదానికి బలైన చిన్నారికి ఉప్పల్ నియోజకవర్గం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉప్పల్ అసెంబ్లీ బీసీ జేఏసీ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్ నేతృత్వంలో మంగళవారం చిలుకా నగర్ చౌరస్తాలో చిన్నారి కుటుంబానికి సంఘీభావం తెలుపుతూ ఘనంగా నివాళులర్పించారు.కుమ్మర మల్లన్న జాతరలో గణేష్,మౌనిక సంతానమైన రెండు నెలల పసిబిడ్డని అగ్ర కులాలు చేతిలో చనిపోయిన బీసీ బిడ్డకు నివాళులర్పిస్తూ అగ్రకులాల నిరంకుశ వైఖరిని ఖండించారు.ఈ సందర్భంగా నేర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ.. .కుమ్మెరలో మానవత్వం మంట కలిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కేవలం రజకకులంలో పుట్టిన కారణంగానే చంద్రకళ కుటుంబాన్ని దైవదర్శనం చేయకుండా అడ్డుకోవడం అమానుష మన్నారు .గ్రామ సర్పంచి తుకారంరెడ్డి అహంకారంతో దుర్భాషలాడుతూ ఇంటిల్లిపాదిని అవమానించారని, పసిపిల్లను వదిలివేయమన్నా వినకుండా క్రూరంగా ప్రవర్తించారని ఆరోపించారు. చిన్నారి మృతికి సంబంధించి ఉన్నద్యాల శ్రీనివాసరెడ్డి,ఉపేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,సతీష్ రెడ్డి,లనుతక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి నరరూప రాక్షసులను ఉరి తీయాలని కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అగ్రకుల అహంకారంతో బీసీ దళిత కుటుంబానికి చెందిన వారిపై అమానుషంగా దాడి చేసి పసికందు మరణానికి కారణమైన వాళ్లపై హత్యకేసుతో పాటు ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్టు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.కుల దురంకార హత్యలు జరగకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీలపై భౌతిక దాడులు భవిష్యత్తులో జరగకుండా నివారించాలంటే కుమ్మెర నిందితు లను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబమైన గణేష్, చంద్రకళ, లకు ప్రభుత్వ పరంగా పది లక్షలు రూపాయలు ఆర్ధిక సాయం ప్రకటించాలని వారు కోరారు. బాధితుల కుటుంబా నికి న్యాయం చేస్తామని అండగా ఉంటామని, బీసీ రజక కుటుంబానికి న్యాయం జరిగే వరకూ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ అధ్యక్షులు వెంకటేష్, బీసీ సంఘం స్టేట్ కన్వీనర్ సత్యరాజు,బిజెపి గోనె శ్రీకాంత్,తెలంగాణ సంపత్, రవీంద్ర ముదిరాజ్,బీఆర్ఎస్ పార్టీ రాజు ముదిరాజ్,జల్లి మోహన్,సకనాల ప్రసాద్, చిలక నగర్ దళిత సంఘ అధ్యక్షులు మాస శేఖర్, రజక కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫుల్ స్టాక్ డెవలప్ మెంట్ విత్ పైథాన్ లో ఉపాధి అవకాశాలపై ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో ఉచిత వర్క్ షాప్..



**హిమాయత్ సాగర్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** ఫుల్ స్టాక్ డెవలప్ మెంట్ విత్ పైథాన్ రంగంలో ఉద్యోగ,ఉపాధి అవకాశాలపై టెక్స్ అకాడమీ వారిచే లార్డ్స ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో ఉచిత వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందని టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ తెలియజేశారు.ఈ ఉచిత వర్క్ షాప్ లో బాగంగా హిమయత్ సాగర్ లోని లార్డ్స ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీలో (సి.ఎస్.ఈ)విద్యార్థిని,విద్యార్థులు పాలొ న్నారు. టెక్స్ అకాడమీ లార్డ్స ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ విద్యార్థు లకు(ఫుల్ స్టాక్ డెవలప్ మెంట్ విత్ పైథాన్ గురించి తెలియజేసారు. ఈ సందర్భంగా లార్డ్స ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్.కె.సింగ్ మాట్లాడుతూ. ..ఈఉచిత వర్క్ షాప్ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధి అవకాశాల కొరకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఉచిత వర్క్ షాప్ నిర్వహించినందుకు టెక్స్ అకాడమీకు ధన్యవాదాలు తెలియజేసారు .అనంతరం కార్పొరేట్ కమ్యూనికేషన్ మేనేజర్ మోహన్ దాస్ మాట్లాడుతూ...ఈ ఉచిత ఫుల్ స్టాక్ డెవలప్ మెంట్ విత్ పైథాన్ పాత్ర విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచుతుంది.మరియు మేనేజ్ మెంట్ కు ధన్యవాదాలు తెలియజేసారు. లార్డ్స ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ షేక్ షావలీ డీన్(సి.ఎస్.ఈ) ఫుల్ స్టాక్ డెవలప్ మెంట్ విత్ పైథాన్ లో ఉన్న ఉద్యోగాలు,అవకాశాల గురించి తెలియజేశామన్నారు.మొహమ్మద్ అబ్దుల్ వాజిద్ విభాగాధిపతి కంప్యూటర్ సైన్స్ డిపార్ట్ మెంట్ లార్డ్స ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మాట్లాడుతూ...విద్యార్థులు విద్యార్థినిలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని జీవితంలో స్థిరపడాలని కోరారు.తునుగుంట్ల శరణ్యసాయి లక్ష్మి సాఫ్ట్ వేర్ డెవలపర్ కమ్ ట్రైనర్ మాట్లాడుతూ.. .పైథాన్ దాని సరళమైన వాక్యనిర్మాణం, రీడబిలిటీ మరియు ఫ్రేమ్ వర్క్,లు మరియు లైబ్రరీల యొక్క విస్తారమైన పర్యావరణ వ్యవస్థ కారణంగా ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ అద్భుతమైన ఎంపిక అనీ తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో టెక్స్అకాడమీ సిబ్బంది,లార్డ్స ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కాలేజీ (సి.ఎస్.ఈ)విభాగం అధ్యాపకులు మహ్మద్ అస్మా అసోసియేట్ హెచ్.ఓ.డి మారియు అసోసియేట్ ప్రొఫెసర్ అబ్దుల్లా అసిస్టెంట్ ప్రొఫెసర్ కమ్ కోఆర్డినేటర్,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారి మౌనిక ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ..

రజక సంఘం జిల్లా అధ్యక్షులు సంగుస్వామి..




**నిజాంపేట,ఫిబ్రవరి23(సూర్యరేఖ)** ఈనెల18న నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో రజక కులానికి చెందిన మౌనిక అగ్రకుల రెడ్ల దాడిలో మృతి చెందినందున చిన్నారి మౌనిక ఆత్మశాంతి చేకూరాలని నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం రాత్రి రజక సంఘం కులస్తులు బీసీ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రజక సంఘం జిల్లా అధ్యక్షుడు సంగుస్వామి మాట్లాడుతూ...కుమ్మెర గ్రామంలో మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో రజక కులానికి చెందిన చంద్రకళ దంపతులు దర్శనానికి వెళ్లగా వంద రూపాయల రుసుము చెల్లించాలని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు అడుగగా చంద్రకళ రసీదు ఇవ్వమని అడగడంతో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు వారి కుటుంబంపై దాడి చేయడంతో చంద్రకళ రెండు నెలల కుమార్తె మౌనిక ప్రాణాలు కోల్పోవడం జరిగింది.ఈ ఘటన జరిగి నాలుగు రోజులు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని,చనిపోయిన మౌనిక కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్ గ్రేషియా అందించాలని,ఆకుటుంబంపై దాడి చేసిన వ్యక్తులపై అట్రాసిటీ కేసును నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బండారి ఎల్లం,ప్రశాంత్,గ్రామస్తులు శ్రీకాంత్ గౌడ్, రంజిత్ గౌడ్,లక్ష్మణ్,రజక సంఘం కులస్తులు రాజు, రామచంద్రం,పరశు రాములు,లింగం,రాజయ్య, బాబు,కుమార్,బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి..

మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు.ఉప్పల్ కేకేఆర్ గార్డెన్స్ లో లావణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా లక్కీడ్రా నిర్వహించారు.డ్రాలో నిలిచిన స్వప్న,సరళ, మహాలక్ష్మి,లకు కుట్టు మిషన్లను రజిత పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేసి మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని ఈ సందర్భంగా రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహాలక్ష్మిపథకం కింద రూ.500కే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తుందన్నారు. చిరు వ్యాపారులకు, మహిళా పారిశ్రామికవేత్తలకు వడ్డీలేని రుణాలను అందిస్తూ చేయూతనిస్తుందన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి మహిళా సాధికారత కోసం అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్టుగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో లావణ్య ఫౌండేషన్ ఫౌండర్ లావణ్య, సంధ్య, టీచర్స్ వాణి,మాధురి,నవనీత,లింగంపల్లి రామకృష్ణ, భూసం రంగనాథ్ రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,తుమ్మల దేవి రెడ్డి,గోరిగే మహేష్, సురేష్, బాలరాజ్, అలుగుల అనిల్,అల్వాల్ భాస్కర్,ప్రేమ్,పూజారి హనుమంతు, మా శెట్టి రాఘవేంద్ర,తుమ్మల రాజేందర్ రెడ్డి, శ్రీనివాస్,మోహన్ నాయక్, ప్రశాంత్ రెడ్డి,బచ్చా రాము,రంగుల శేఖర్,శశికాంత్ రెడ్డి,వంశీగౌడ్, మరియు ఇతరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎగ్జామ్ పాడ్స్ అందజేసిన మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్..






**చేగుంట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయపేట గ్రామంలో మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గ్రామ ప్రజల ఆశీర్వాదంతో జిల్లా పరిషత్ హైస్కూల్ లో చిన్నసహాయంగా 85మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ పాడ్స్ అందజేశారు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ...తన గ్రామంలో ప్రతిసారి హైస్కూల్లో ఎగ్జామ్స్ పాడ్స్ అందజేయడం మరియు ఈ ఏడాది పదవతరగతి ఉత్తీర్ణతయి 550 మార్కులు పైన వచ్చిన విద్యార్థులకు రూ.2000 వేలు బహుమతిగా ప్రకటించడం జరిగింది.ఈ చిన్న సహాయం విద్యార్థులకు మంచిగా చదవడానికి ప్రోత్సాహం నా వంతు చిన్న సహాయం గ్రామ ప్రజల ఆశీర్వాదంతో ప్రకటించాను.ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యా యులు కిషన్,విట్టల్ రెడ్డి, నర్సింలు, దామోదర్, గిరిధర్, శ్రీనివాస్ ,శంకర్, సలీం,రాములు,స్వప్న,సౌజన్య,వీణ, సంతోషిమాత, లక్ష్మణ్, బంగారయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు..





**శివంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలంలోని పెద్ద గొట్టుముక్కుల గ్రామంలో జరుగుతున్న శ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాల లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్, మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసినిరెడ్డి హాజరై మల్లికార్జునస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మల్లికార్జునస్వామి కృపతో మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ప్రజలు గ్రామ ప్రజల సుఖసంతోషాలతో ఉండాలని,పాడి-పంటలతో తులతూగేలా చూడాలని వారు మాస్వామి వారిని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నవీన్,గ్రామ పెద్దలు వచ్చినటువంటి ముఖ్య నాయకులకు శాలువాతో సన్మానం చేసి గౌరవించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు శ్రీశైలం యాదవ్,సీనియర్ నాయకులు రాధాకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రజాక్ పల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం..



**నిజాంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ కనకరాజు ఆధ్వర్యంలో ఉపాధిహామీ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 100రోజుల పనులలో భాగంగా ఉపాధి కూలీలకు పని కల్పించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఉపాధి హామీ కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి ప్రశాంత్ గౌడ్,ఫీల్డ్ అసిస్టెంట్ మహంకాళి, గ్రామస్తులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో ధన్వాడ క్రీడాకారుల ప్రతిభ..

నాలుగు స్వర్ణాలు..5కాంస్య పథకాలు,1రజత పతకం సాధించిన బాలికలు..
నారాయణపేట జిల్లా తరఫున పాల్గొన్న క్రీడాకారులు



**ధన్వాడ,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** సీఎం కప్ రెండవ ఎడిషన్ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలో ధన్వాడ క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు .రాష్ట్రస్థాయి లో జరిగిన రెజ్లింగ్ పోటీల్లో ధన్వాడ కస్తూర్బా గురుకుల పాఠశాల విద్యార్థులు నారాయణపేట జిల్లా తరపున పోటీల్లో పాల్గొని నాలుగు స్వర్ణాలు,ఐదు కాంస్య పథకాలు,1రజత పతకం సాధించారు.ఈ పోటీలో పాల్గొని పథకాలు సాధించిన క్రీడాకారులు ప్రియమణి, బాలమణి ,నికిత, శిరీష,మౌనిక,గీత,నాగలక్ష్మి,జ్యోతి,రాహుల్ నాయక్, నరహరి, లు ఉన్నారు.రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారు లను నారాయణపేట జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి రవికుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు సాయినాథ్, రామకృష్ణారెడ్డి, అనంతసేన నెల్సన్ కుమార్,సౌమ్య, కోచర్ శ్రీనివాస్,లు క్రీడాకారులను అభినందించి జాతీయస్థాయిలో సైతం రాణించాలని ఆకాంక్షించారు.

# ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ డిగ్రీకళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు..





**ఉప్పల్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** ఫిజికల్ సైన్సెస్ మరియు లైఫ్ సైన్సెస్ విభాగం, తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సహకారంతో మంగళవారం లిటిల్ ఫ్లవర్ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను నిర్వహించింది. విద్యార్థుల లో శాస్త్రీయ అవగాహన మరియు పరిశోధనా ధోరణిని ప్రోత్సహించే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంతో నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో సైన్స్ దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి.ఇది జ్ఞానం యొక్క అన్వేషణ మరియు శాస్త్రీయ విచారణ స్ఫూర్తిని సూచిస్తుంది. డైరెక్టర్,రెవరెండ్ బ్రదర్.జాన్ కల్లరక్కల్, ప్రారంభ ప్రసంగం చేశారు.దేశ నిర్మాణంలో సైన్స్ విద్య, ఆవిష్కరణ, పరిశోధన యొక్క కీలక పాత్రను నొక్కిచెప్పారు. అనంతరం ప్రిన్సిపాల్ జయంతిరెడ్డి ముఖ్య అతిథిని విద్యార్థులకు మరియు సమాం శానికి అధికారికంగా పరిచయం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ జోనల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.ఎన్.రెడ్డి సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.టిఏఎస్ లక్ష్యాలు, కార్యకలాపాలు,విద్యాకార్యక్రమాల గురించి విలువైన అంతర్దృష్టులను అందించారు. అధ్యాపక సభ్యులు మరియు యువ పరిశోధకులకు టిఏఎస్ అందించే వివిధ నిధుల అవకాశాలు ఆయన వివరించారు.పరిశోధన, అధ్యాపకులు అభివృద్ధి కోసం కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నట్టు తెలియజేశారు.ముఖ్యఅతిథి డాక్టర్ సిహెచ్. మోహన్ రావు,సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ మాజీ డైరెక్టర్, టిఏఎస్ అధ్యక్షుడు,రామన్ ఎఫెక్ట్ పై ఒక ఉత్తేజకరమైన ఉపన్యాసంతో ప్రేక్షకులను ఉద్దేశించి ప్రసంగించారు.ఆయన ఈభావనను అద్భుతమైన స్పష్టతతో వివరించారు.రామన్ ఎఫెక్ట్‌ను రియల్-టైమ్ అప్లికేషన్‌లకు ఎలా అనుసంధానించవచ్చో ప్రదర్శించారు.తద్వారా సంక్లిష్టమైన శాస్త్రీయ సూత్రాలను మరింత అర్థమయ్యేలా విద్యార్థులకు ఎలా ఆకర్షణీయంగా మార్చవచ్చో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు,అధ్యాపకులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉందని నిరూపించబడింది. శాస్త్రీయ దృక్పథం,ఉత్సుకత మరియు రోజువారీ జీవితంలో సైన్స్ యొక్క ఆచరణాత్మక అనువర్తనం ప్రాముఖ్యతను బలోపేతం చేసింది. శాస్త్రీయ అభ్యాసం,పరిశోధనా నైపుణ్యం మరియు ఆవిష్కరణల పట్ల ప్రేరణ,పునరుద్ధరించబడిన నిబద్ధత గమనికతో వేడుకలు ముగిశాయి.

# కాంగ్రెస్ సీనియర్ నేత వి.ఎస్.ప్రకాష్ రెడ్డి సొంత నిధులతో సమకూర్చిన ఫాగింగ్ మిషన్

ఫాగింగ్ మిషన్ ను ప్రారంభించిన
ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి




**ఉప్పల్ ఫిబ్రవరి24(సూర్యరేఖ)** నాచారం ,హెచ్ ఎమ్ టి ప్రాంతాల్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు కీలక చర్యలు చేపట్టారు. టీపీసీసీ లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్, మేడ్చల్ జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షుడు వి.ఎస్ .ప్రకాష్ రెడ్డి స్వయంగా సొంత నిధులతో కొనుగోలు చేసి సమకూర్చిన ఆధునిక ఫాగింగ్ యంత్రాన్ని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి తన చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...నాచారం,హెచ్ఎమ్‌టి ప్రాంత ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యమని తెలిపా రు. డెంగ్యూ,మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ఈఫాగింగ్ కార్యక్రమం ఉప యోగపడుతుందని చెప్పారు.అనంతరం వి.ఎస్. ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఈ యంత్రాన్ని అందజేసి నట్లు తెలిపారు. ప్రాంతంలో నిరంతరం ఫాగింగ్ నిర్వహించి పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించేం దుకు చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బండారి శ్రీకాంత్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ్డి, కృష్ణారెడ్డి, హెచ్ఆర్ మోహన్,రామ్ రెడ్డి,అశ్వద్ధామ రెడ్డి, ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్, మహేష్ యాదవ్, నూతలపాటి రాజు ,భద్రయ్య, సత్యనారాయణ యాద వ్, బండా రి రఘు, మహమ్మద్ అజ్మత్, రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి,నెమలి సునీల్ రెడ ్డి,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి,ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి,శేఖర్ రెడ్డి,వెంకటరెడ్డి,అశోక్, కృష్ణ యాదవ్, రాకేష్,రవి యాదవ్,సునీల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్,నర్సింగ్ రావు,మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్,పూర్ణచందర్ రావు,కే. శ్రీనివాస్ రెడ్డి,సిహెచ్ నరేష్,వెంకటేష్ గౌడ్,బాలు యాదవ్,గడ్డం శ్రీనివాస్,గౌడల్లి రాకేష్,శంకర్ గౌడ్, నరేందర్ యాదవ్,మణికంఠ,క్రాంతి కుమార్, సిహెచ్ బాలరాజ్,రేవంత్,అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్, మహమ్మద్ జాఫర్, మధు గౌడ్, జూపల్లి రాకేష్, కుమార్, యూసఫ్ ,మోహన్ చిన్న,ఎం.డి మునీరుద్దీన్,ప్రవీణ్ గౌడ్,ఎం .డి బాబా,ఎం.డి రషీద్, వెంకటేష్,చందు నాయక్, కిషోర్ రెడ్డి,శ్రవణ్ గౌడ్, ఎం.డి జావిద్,ఎం.డి నజీమ్, సిరాజు,ఉమా, భారతమ్మ, లీల, సుజాత, రజియా సుల్తానా,పూర్ణిమ, మమత,సుస్మిత,షైనీ బేగం మరియు నాచారం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చేపట్టే అభివృద్ధి,సంక్షేమం అందరికీ ఆదర్శం.

ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి
కాంగ్రెస్ పార్టీలో సోమ భావనగౌడ్ అనుచరుల చేరిక




**ఉప్పల్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు మంగళవారం ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తోందన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు.నాచారం ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త సోమ భావనగౌడ్ ,తన అనుచరులు పెద్ద సంఖ్యలో పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా నాచారంలోని వైజయంతి థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు.భావన గౌడ్,ఆమె అనుచరులను పరమేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు భీమ్,మహేంద్ర,ఫిరోజ్ ఖాన్,శేషు కుమార్,గణేష్, వినయ్ ,రాహుల్, రమ్య, సురేష్,శ్రీధర్,మంజుల, మాలతి, శ్రీలత, సుశీల, స్వామి,శ్రీలేఖ,రవళి,రాజు, శోభ, శివ ,కళ్యాణ్, సాయి,శ్రీనాథ్,వర్షిత,లక్ష్మి, లావణ్య, మేఘన, మమత,భవ్య,యాదమ్మ,షబానా, విజయ ,ఇందిరా, సంగీత, సౌజన్య, అనూష, సంధ్య, లక్ష్మీబాయి,ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ అధ్యక్షులుబండారి శ్రీకాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రెడ ్డి,కృష్ణారెడ్డి ,హెచ్ ఆర్ మోహన్,రామ్ రెడ్డి, అశ్వద్ధామరెడ్డి, ఉప్పల్ బాగాయత్ వైస్ ప్రెసిడెంట్ వకంటి శ్రీనివాస్,మహేష్ యాదవ్, నూతలపాటి రాజు, భద్రయ్య, సత్యనారాయణ యాదవ్, బం డారి రఘు, మహమ్మద్ అజ్మత్, రమేష్ గౌడ్, రాజి రెడ్డి, సంతోష్ రెడ్డి,నెమలి సునీల్ రెడ్డి ,వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి,ప్రేమ్ కుమార్ గౌడ్, తుంగ తిరుపతి,శేఖర్ రెడ్డి, వెంకటరెడ్డి, అశోక్, వెంకట రెడ్డి, కృష్ణయాదవ్, రాకేష్,రవియాదవ్, సునీ ల్ రెడ్డి, సాహిద్, గొల్లం నరేష్,నర్సింగ్ రావు, మహమ్మద్ కుదీస్, మహమ్మద్ అజీమ్, సంతోష్ రెడ్డి, పూర్ణచందర్రావు,కే.శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ నరేష్, కొంతమంది వెంకటేష్ గౌడ్,బాలు యాదవ్,గడ్డం శ్రీనివాస్,గౌడల్లి రాకేష్,శంకర్ గౌడ్,నరేందర్ యాదవ్, మణికంఠ,అశోక్,క్రాంతి కుమార్, సిహెచ్ బాలరాజ్, రేవంత్,అబ్రహం దిలీప్, శ్రీమంతు గౌడ్,మహమ్మద్ జాఫర్,మధు గౌడ్, జూపల్లి రాకేష్,కుమార్,యూసఫ్, మోహన్ చిన్న,ఎం. డి మునీరుద్దీన్,ప్రవీణ్ గౌడ్, ఎం.డి బాబా,ఎం.డి రషీద్, వెంకటేష్,చందునాయక్, కిషోర్ రెడ్డి,శ్రవణ్ గౌడ్,ఎం.డి జావిద్,ఎం,డి నజీమ్, సిరాజు, ఉమా, భారతమ్మ, లీల ,సుజాత, రజియా సుల్తానా, పూర్ణిమ, మమత ,సుస్మిత,షైనీ బేగం, మరియు నాచారం కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## గౌడ్గం జనవాడ శివారులో నేలకొరిగిన జొన్న పంట..



**నాగల్ గిద్ద,ఫిబ్రవరి2(సూర్యరేఖ)** నాగల్ గిద్ద మండల పరిధిలోని గౌడ్గం జన్వాడ శివారులో మంగళవారం ఈదురు గాలులకు గ్రామానికి చెందిన రైతు గుణంతరావు పటేల్ చెందిన నాలుగు ఎకరాల జొన్న పంట నేలకొరిగింది.దీంతో రైతు చేతికొచ్చిన పంట నేలకొరవడంతో ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## గుండ్ల పోచంపల్లిలో అక్రమ నిర్మాణాల తొలగింపు..



**మేడ్చల్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి డివిజన్ లో జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు రహదారి ఆక్రమణలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు.రహదారిపై రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న వ్యాపారం సముదాయాల వద్ద రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన షెడ్డులతో పాటు నిర్మాణాలను జెసిబితో కూల్చివే శారు. ఆక్రమణలకు పాల్పడితే సహించేది లేదని సర్కిల్ కమిషనర్ సుదాన్స్ హెచ్చరించారు.కూల్చివేతల్లో పట్టణ ప్రణాళిక అధికారి సుకన్య ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో తాండవిస్తోన్న అపరిశుభ్రత..

పరిశుభ్రత సూక్తులు మాకు వర్తించవు



**మందమర్రి,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** ప్రతీ ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రతతోనే గ్రామాల ప్రగతి సాధ్యమవుతుందని మండల ప్రజలకు సూక్తులు చెప్పే మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అపరిశుభ్రత తాండవిస్తోంది.చుట్టూ చెత్త లేకపోతేడ వ్యాధులు దూరం,పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి అద్దం.గ్రామ ప్రగతికి,అభివృద్ధికి పరిశుభ్రత మొదటి అడుగు..పరిశుభ్రత ఉన్న చోట అభివృద్ధి వెలుగులు,పరిశుభ్రత మన హక్కు కాదుడ మన బాధ్యత,శుభ్రంగా ఉండే గ్రామంలోనే ఆరోగ్యం స్వచ్ఛత స్ఫూర్తి.ఈ సూక్తులు మండల ప్రజలకు మాత్రమే వర్తిస్తాయి,ఈ షరతులు నిబంధనలు మాకు వర్తించవని నిరూపిస్తున్నారు.ఎంపిడిఓ కార్యాలయ అధికారులు, మండలానికి కేంద్ర బిందువుగా ఉన్న ఎంపీడీఓ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యంతో పరిశుభ్రత లోపం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.ఇటీవల వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు నిర్వహించిన సమయంలో వారికి ఎంపీడీఓ కార్యాలయంలో భోజనాలు ఏర్పాటు చేశారు.భుజించిన ఇస్తార్లను కార్యాలయ ఆవరణలోనే వేశారు.వారం రోజులు గడవడంతో కార్యాలయ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త నిల్వ,కుళ్ళిపోయిన ఆహారపదార్థాలతో వాంతులు వచ్చే స్థాయిలో దుర్గంధం వెదజల్లడంతో ఎంపీడీఓ కార్యాలయం పరిసరాల్లో దుర్వాసన తీవ్రంగా వ్యాపిస్తోంది.దీంతో ఎంపిడిఓ కార్యాలయానికి ,మీ సేవా కేంద్రనికి పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ప్రజలు ముక్కులు మూసుకుంటున్నారు.వానలు కురిసిన తర్వాత పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారి పక్కనే ఉన్న తహసిల్దార్ కార్యాలయానికి సైతం దుర్గంధం వెదజల్లుతోంది.అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వల్ల కార్యాలయ ప్రాంగణం చెత్త గుట్టలతో మారుమూల బస్తీల పరిస్థితిని తలపిస్తోందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మండలానికి కేంద్ర బిందువైన ఎంపీడీఓ కార్యాలయంలో మొదట పరిశుభ్రత అనేది పాటించాలని,శుభ్రతా చర్యలు చేపట్టకపోవడంతో ఈ దుస్థితి తలెత్తిందని, సత్వరమే శుభ్రత చర్యలు ప్రారంభించి,కార్యాలయం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి..

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు

**మంచిర్యాల,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** 10వ తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి అదనపు డిజిపి మహేష్ భగవత్,అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, పంచాయతీ,విద్య,వైద్య,పోలీస్,మున్సిపల్, విద్యుత్, రవాణాశాఖల అధికారులు,సంబంధిత అధికారులతో వార్షిక పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...వార్షిక పరీక్షల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు.ఈ నెల 25వ తేదీ నుండి మార్చి16వ తేదీ వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు, మార్చి14 నుండి ఏప్రిల్ 16వ తేదీ వరకు10వ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.పరీక్షల నిర్వహణలో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించాలని,పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,పరీక్ష సమయంలో 163 బి.ఎన్.ఎస్.ఎస్.సెక్షన్ అమలు చేయడం జరుగుతుందని,పరీక్ష కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్ష సమయానికి అనుకూలంగా టి.జి.ఎస్.ఆర్.టి.సి.అధికారులు బస్సు సౌకర్యం కల్పించాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని ,ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, ప్రశ్నా,జవాబు పత్రాల సురక్షిత రవాణా కొరకు తపాలాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.పరీక్ష ప్రశ్న పత్రాలు తెరిచే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ప్రశ్న పత్రాల రవాణాలో పోలీస్ అధికారుల సమన్వయంతో రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సిబ్బంది,సిసికెమెరాలు, త్రాగునీరు, మూత్రశాలలు,వెలుతురు సరిపడా ఉండేలా చూసుకోవాలని,ఫర్నిచర్ పరిశీలిం చుకో వాలని తెలిపారు.పరీక్ష కేంద్రంలోనికి మొబైల్ లను అనుమతించడం జరగదని తెలిపారు. క్లాక్ రూమ్,కంట్రోల్ రూమ్ నిర్వహణ సక్రమంగా చేపట్టాలని తెలిపారు.ప్రీ ఫైనల్ పరీక్షలు ముగిసిన తర్వాత ఉపాధ్యాయులు వార్షిక పరీక్షలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.అల్పాహారం పథకం క్రింద సెంట్రాలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కొరకు 21 జిల్లాల నుండి భూవివరాలు అందించడం జరిగిందని, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల పనుల పురోగతిపై సమీక్షించారు. కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాలలో భోజన శాలల పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా అదనపు డిజిపి మాట్లాడుతూ...పరీక్ష కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు. రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 23 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రథమ సంవత్సరంలో జనరల్ 5వేల 372మంది,ఒకేషనల్ 888మంది విద్యార్థులు,ద్వితీయ సంవత్సరంలో జనరల్ 5వేల 227మంది,ఒకేషనల్ 830మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. 10వ తరగతి పరీక్షల కొరకు జిల్లాలో 48పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,9వేల703 మంది రెగ్యులర్,45 మంది ఒక్కసారి అనుత్తీర్ణులైన విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ,విద్యార్థినీ, విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపుకలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య,జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు,జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధి కారి అంజయ్య,జిల్లా విద్యాశాఖ అధికారి, ఎస్.యాదయ్య,జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# బొగ్గు నాణ్యతపై అన్ని స్థాయి ఉద్యోగులకు అవగాహన అవసరం..

జిఎం క్వాలిటీ కార్పొరేట్ ఏ.రవికుమార్

**మందమర్రి,ఫిబ్రవరి24(సూర్యరేఖ)**బొగ్గు తవ్వకం,రవాణా,నిల్వ ప్రక్రియల్లో నాణ్యతకు అత్యంత ప్రాముఖ్యత ఉన్న నేపథ్యంలో,కేవలం ఉన్నతాధికారులు మాత్రమే కాకుండా క్షేత్రస్థాయిలో పని చేసే ప్రతి ఉద్యోగి కూడా బొగ్గు నాణ్యతపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిఎం క్వాలిటీ కార్పొరేట్ ఏ.రవికుమార్ తెలిపారు .మంగళవారం ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో బొగ్గు నాణ్యత, వినియోగదారుల అవసరాల దృష్ట్యా సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి,రాబోయే సవాళ్లను ఏ విధంగా అధిగమించాలనే అంశంపై మందమర్రి,బెల్లంపల్లి ఏరియాలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మార్కెటింగ్ క్వాలిటీ ఉన్నతాధికారులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్)కే.వెంకటేశ్వర్లు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరై సంబంధిత అధికారులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బొగ్గు నాణ్యత లోపిస్తే పరిశ్రమల ఉత్పాదకత,విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం తగ్గడం, వినియోగదారుల నమ్మకం తగ్గే ప్రమాదాలు ఉన్నాయని పేర్కొన్నారు.సంస్థ ప్రతిష్ఠ, ఉత్పాదకతతో పాటు మార్కెట్‌లో పోటీ సామర్థ్యాన్ని నిలబెట్టుకోవడంలో బొగ్గు నాణ్యత కీలకమని స్పష్టం చేశారు.తవ్వకం నుంచి రవాణా వరకు ప్రతి దశలో ఉద్యోగుల పాత్ర చాలా ముఖ్యమని, నాణ్యత నియంత్రణలో అందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిఎం కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్ కార్పొరేట్ (హైదరాబాద్) టి శ్రీనివాస్,మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ,ఏరియా జనరల్ మేనేజర్ కె.విజయభాస్కర్ రెడ్డి, రీజనల్ క్వాలిటీ బెల్లంపల్లి రీజియన్, పి. వీరభద్రరావు, రీజినల్ క్వాలిటీ జనరల్ మేనేజర్ రామగుండం రీజియన్,సుజోయ్ ముజేందర్ ,మందమర్రి, బెల్లంపల్లి ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## టీపొడి కల్తీ ముఠాను అరెస్ట్ చేసిన కమిషనర్ టాస్క్ ఫోర్స్..

**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** విశ్వసనీయ సమాచారం మేరక కమిషనర్ టాస్క్ ఫోర్స్(వెస్ట్ జోన్)బృందం,సనత్ నగర్ పోలీసులతో కలిసి సనత్ నగర్ పరిధిలోని ఒక ప్రాంగణంపై దాడి చేసి,సింథటిక్ రసాయనాలను ఉపయోగించి టీ పొడిని కల్తీ చేస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, కమిషనర్ టాస్క్ ఫోర్స్ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపిఎస్ ఓ ప్రకటనలో తెలిపిన వివరాలు.. .నిందితుడు జగన్నాథ్ బిష్ణోయ్ 33,తండ్రి గాంధీ బిష్ణోయ్,వృత్తి టీ వ్యాపారం,నివాసం ఫతేనగర్ ను అదుపులోకి తీసుకోని స్వాధీనం చేసుకున్న వస్తువులు రంగు కలిపిన టీ పొడ120 కిలోలు, సహజమైన టీపొడి 30 కిలోలు,కోకోపీట్ మిశ్రమం 138 కిలోలు,వెయింగ్ మెషిన్ 1,సన్సెట్ ఎల్లో కలర్ 800 గ్రాములు,టార్ట్రాజైన్ కలర్ 700 గ్రాములు,డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ 1,హ్యాండిల్స్ 3,బీకర్ 1,బెల్లం ఒక్కొక్కటి 500 గ్రాముల బాక్సులు 12,క్యారీ బ్యాగ్ బండిల్స్ 10 కిలోలు స్వాధీనం చేసుకొన్నారు.పోలీసుల విచారణలో నిందితుడు జగన్నాథ్ బిష్ణోయ్ అక్రమ లాభాల కోసం టీ పొడిని కల్తీ చేస్తున్నట్లు అంగీకరించాడని,అతను కోకోపీట్ (కొబ్బరి పీచుపొడి)ను కొనుగోలు చేసి,అందులోని వ్యర్థాలను తొలగించి,వేడి బెల్లం నీటితో కలిపి రెండు మూడు రోజుల పాటు ఎండబెట్టి,ఆ తర్వాత దానికి 'సన్సెట్ ఎల్లో' మరియు'టార్ట్రాజైన్ ఆరెంజ్' వంటి సింథటిక్ ఫుడ్ కలర్స్ను కలిపేవాడని,ఈ రంగులను పీల్చుకున్న మిశ్రమాన్ని తిరిగి ఎండబెట్టి కల్తీ ప్రక్రియలో ఉపయోగించేవాడు.ఒక కిలో కల్తీ టీ పొడిని తయారు చేయడానికి, నిందితుడు 450 గ్రాముల నాణ్యత లేని టీడస్ట్,500 గ్రాముల నాణ్యత లేని టీగ్రాన్యూల్స్ మరియు 50గ్రాముల రంగు కలిపిన కోకోపీట్ను మిక్స్ చేసేవాడు.ఈ కల్తీటీ పొడిని అసలైన టీపొడిగా నమ్మించి స్థానిక టీస్టాళ్లకు,ఇతర డీలర్లకు భారీ ధరలకు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది.ఈ దాడిని వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్. యదేందర్,ఎస్.ఐ డి.రవిరాజ్,వెస్ట్ జోన్ బృంద సభ్యులు, బంజా రాహిల్స్ పోలీసులతో కలిసి విజయవంతంగా నిర్వహించారు.



**ప్రజలకు విజ్ఞప్తి..**

ప్రజలు టీపొడిని కేవలం గుర్తింపు పొందిన విక్రేతల వద్దే కొనుగోలు చేయాలని,ఆహార కల్తీకి సంబంధించి ఏవైనా అనుమానాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే,ఆహార కల్తీకి పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు,క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## మల్లన్నస్వామి జాతర మహోత్సవాలు..

యాదవ సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

**శివంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని చండి గ్రామంలో ఆదివారం నుండి అంగ రంగ వైభవంగా మల్లన్న జాతర ఉత్సవాలను ప్రతి ఏటా మాదిరిగా నిర్వహించే విధంగా ఈ సంవత్సరం కూడా ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమాల వివరాలు ఆదివారం గంగకు పోవుట, సోమవారం మల్లన్న కళ్యాణం, మంగళవారం నాగవెల్లి, బుధవారం ఎల్లమ్మ బోనాలు,ఒగ్గు కథలు ఒగ్గు కళాకారుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు ఎంచర్ల మల్లేష్ యాదవ్, ఎంచర్ల ఆంజనేయులు యాదవ్,ఎంచెర్ల రాజశేఖర్ యాదవ్,అల్లం రమేష్ యాదవ్,రాజ్యం ఆంజనేయులు యాదవ్,చిందిగారి మల్లేష్ యాదవ్, అల్లం రమేష్ యాదవ్,ఎంచెర్ల రాములు,రాజ్యం నర్సింలు,రాజ్యం ఆంజనేయులు ,రాజ్యం హనుమంతుయాదవ్,గ్రామస్తులు,గ్రామ పెద్దలు యువకులు ,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## రామలింగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవానికి ఎంపీ ఈటలకు ఆహ్వానం..



**మేడ్చల్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)**మేడ్చల్ దాక్షాయణి సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కు దేవాలయ చైర్మన్ ధాత్రిక రాధాకృష్ణ ఆధ్వర్యంలో నేడు సాయంత్రం అంగరంగ వైభవంగా జరిగే కళ్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,నరసింహరెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ హరినాథ్,మేడ్చల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠగౌడ్,మైసరి రాజు వంజరి,ధాత్రిక లక్ష్మణ్ వంజరి,మేడ్చల్ మాజీ ఎం.పీ.టీ.సీ బాలమల్లేష్,కానుకంటి వంశీ విజయ్ వంజరి, మోనార్క్, సాకారబోయిన వెంకటేష్ ముదిరాజ్,మామిళ్ళ నర్సింగ్ రజక తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండుగగా మల్లన్నస్వామి జాతర మహోత్సవాలు..



**శివంపేట,ఫిబ్రవరి25 (సూర్యరేఖ)** శివంపేట మండలంలోని పెద్దగొట్టిముక్కల గ్రామంలో శ్రీమల్లన్నస్వామి జాతర ఘనంగా,భక్తి శ్రద్ధలతో నిర్వహించ బడింది.ఈ సందర్భంగా గ్రామం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు ,అర్చనలు నిర్వహించి,భక్తులు బోనాలు సమర్పించారు. జాతర కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకుడు నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .గ్రామాభివృద్ధి,ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు .కార్యక్రమ నిర్వహణలో కృష్ణ కుర్మ,శ్రీనివాస్ కీలక పాత్ర పోషించి ఏర్పాట్లను సమర్థంగా చేపట్టారు.ఈ వేడుకల్లో అంజనేయులు,గుండా మహేష్, రాజు,వెంకట్, మహేష్,పొచయ్య తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే మంత్రి ఎల్లేందర్,గొల్ల మహేందర్,బాబులు,శ్రీధర్ రెడ్డి తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.శాంతియుత వాతావరణంలో జాతర విజయవంతంగా ముగియగా గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## పసికందు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి..

మాజీ వార్డ్ సభ్యులు కుతాడి నరేందర్



**మేడ్చల్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ లో జరిగినటువంటి రెండు నెలల పసికందు చాకలి మౌనికను అత్యంత దారుణంగా కాలితో తన్ని హత్య చేసిన నిందుతులను వెంటనే అరెస్ట్ చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని మునీరాబాద్ గ్రామ మాజీ వార్డ్ సభ్యులు ప్రభుత్వన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.అలాగే అపేద కుటుంబానికి ప్రభుత్వం వెంటనే రెండు ఎకరాల భూమి,ఆర్థిక సహాయం చేసి రానున్న రోజుల్లో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండ ప్రభుత్వం కఠినమైన చట్టాలను తేవాలని కుతాడి నరేందర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## నూతన చైర్మన్ ను సన్మానించిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సుదర్శన్

సమస్యలను పరిష్కరించాలని చైర్మెన్ ను కోరిన సుదర్శన్



**మేడ్చల్,ఫిబ్రవరి 24(సూర్యరేఖ)** ఎల్లంపేట పురపాలక సంఘం చైర్మన్,వైస్ చైర్మన్ లుగా పదవి బాధ్యతలు చేపట్టిన లావుడ్య శ్రీదేవి, మేకల రజితలను మంగళవారం తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసిన అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని ఆయా వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజీ,నీరు,వీధిలైట్లు,రోడ్లు వంటి సమస్యలను వెంటనే ఆయా వార్డుల కౌన్సిలర్ల సహకారంతో పరిష్కరించాలని కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన చైర్మన్ ఎల్లంపేట పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే అధికారులు, కౌన్సిలర్ల సహకారంతో వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు.

## హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ..

విద్యుత్ శాఖ డిఈ రాజనర్సు



**శివంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** శివంపేట మండలశీలోని చిన్నగొట్టిముక్కల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు హార్ట్ టు హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో విద్యుత్ శాఖ డిఈ రాజనర్స్ సహకారంతో పదవతరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సుమారుగా 40మందికి పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చానాయక్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవతరగతి విద్యార్థులకు ట్రస్ట్ వారు విద్యాసామాగ్రి అందించినందుకు పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున వారికి ప్రత్యేక ధన్యవాదములు మరియు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్చా నాయక్,ఉపాధ్యాయులు ఇందుమతి, జి.వి సుబ్బారెడ్డి,రాజేందర్ రెడ్డి,నారాయణగౌడ్, సత్యనారాయణ ,సంధ్యారాణి,మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పసిపాప మృతికి కారణమైన ధోషులను వెంటనే శిక్షించాలి..







**రామకృష్ణాపూర్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** రామకృష్ణాపూర్ పట్టణంలోని రజక సంఘానికి చెందిన పసిపాప మృతికి కారణమైన ధోషులను వెంటనే శిక్షించాలని క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఏ జోన్,బీ జోన్ రజక సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక రామాలయం అమరవీరుల స్తూపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఆ పసిపాకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో చాకలి చంద్రకళ కుటుంబం ఆలయంలోకి ప్రవేశించడంతో ఆగ్రహించిన అగ్రకులాల వారు ఈ కుటుంబంపై విచక్షణారహితంగా దాడి చేయడంతో రెండు సంవత్సరాల పసిపాప మృతి చెందడం జరిగిందని,దాడి చేసిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకునీ న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం కుటుంబ సభ్యులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పరీక్ష సమయానికి విద్యార్థులు కళాశాలకు చేరుకోవాలి...

కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



**వెల్దుర్తి,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** ఈనెల 22 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు విద్యార్థులు సకాలంలో కళాశాలకు చేరుకొని పరీక్షలకు హాజరుకావాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అన్నారు.మంగళవారం శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఉపాధ్యాయుల తో ఇన్విజిలేటర్ డిపార్ట్మెంట్ అధికారి బాలా గౌడ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల22 బుధవారం నుండి వచ్చే నెల 13వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు విద్యార్థులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు.వార్షిక పరీక్షలు రాసే విద్యార్థులు ఉదయం 8:30 నిమిషాల వరకు కళాశాలకు చేరుకోవాలని 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.కనుక విద్యార్థులందరూ పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పరీక్షల సమయానికి కళాశాలకు చేరుకోవాలని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సూపర్డెంట్ గా కళాశాలలో పరీక్షల ఏర్పాటును పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు.

## మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కు అభినందనలు తెలిపిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్కీనేని కిషోర్



**ఖమ్మం,ఫిబ్రవరి24(సూర్యరేఖ) :** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని 14,15 వ వార్డులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్,వైస్ చైర్మన్ కోటేశ్వరి,అవార్డుల కౌన్సిలర్లకు మీ చైర్మన్ మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.అందులో భాగంగా 14,15 వ వార్డులలో పర్యటన చేస్తూ ప్రజల సమస్య వింటూన్న సందర్భంగా 14వార్డ్ కు చెందిన నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ లక్కినేని కిషోర్ కుమార్,వారి సోదరుడు కొత్తగా చైర్మెన్ గా ఎన్నికైన ధరావత్ మోహన్ నాయక్ ను,నూతన కౌన్సిలర్లును సత్కరించి,తొలి మున్సిపల్ ఎన్నికలలో ఎలా చరిత్ర సృష్టించారో,అలానే కల్లూరు అభివృద్ధిని కూడా పరుగులు పెట్టించిన చరిత్ర మీ పేరున లిఖించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు,ధరావత్ రవికుమార్, యాస శ్రీకాంత్,కల్లూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కుమ్మెర జాతరలో కులం పేరుతో దూషించి పాప చావుకు కారణమైన దుండగుల్ని కఠినంగా శిక్షించాలి



**దామరగిద్ద,ఫిబ్రవరి24(సూర్య రేఖ) :** దామరగిద్ద మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెరా గ్రామంలో జరుగుతున్న జాతరలో దేవాలయం లోకి దర్శనానికి వెళ్లిన ఒక రజక,దళిత కుటుంబం మీద దాడిలో మరణించిన రెండు నెలల పసి పాప మరణానికి కారణం అయినా నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఎం పార్టీ నాయకులు మండిపడ్డారు.ఈ మేరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపుమేరకు దామరగిద్ద మండల కేంద్రంలో సిపిఎం శ్రేణులు నిరసన చేపట్టాయి.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ..నేటి ఇంటర్నెట్ ప్రపంచంలో కూడా కులోన్మాదంతో సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించి అగ్రకుల దూరహంకారంతో ఒక రజక దళిత కుటుంబం మీద దాడి చేస్తే రెండు నెలల పసిపాప ప్రాణాలు విడిచిందని అన్నారు.పసిపాప మరణానికి కారకులైనటు వంటి ఆ గ్రామ సర్పంచ్ తో పాటు మరో ఎనిమిది మంది మీద కేసు అయినప్పటికీ అక్కడ ఉన్నటువంటి పోలీస్ యంత్రాంగం అధికార పార్టీకి పెత్తందారులకు తలోగ్గి అరెస్టు చేయడంలో జాప్యం చేస్తున్నారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కూడా ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని అన్నారు.ముఖ్యమంత్రి కలగజేసుకొని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించి ఘటనకు కారాకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.దాడికి గురైన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోపాల్,సిపిఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్,నాయకులు జోషి,శివకుమార్, శీను,మోహన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి సన్నిహిత్ గౌడ్ తోటి విద్యార్థులకు ఆదర్శం..

పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య



**వెల్దుర్తి,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** సాయి సన్నిహిత్ గౌడ్ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి నేషనల్ మింట్ మెరిట్ స్కాలర్షిప్ ను సాధించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య అన్నారు. మంగళవారం విడుదలైన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రమైన వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి నాలచెరువు సాయిసన్నిహిత్ గౌడ్ నేషనల్ మింట్ స్కాలర్షిప్ సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేషనల్ మింట్ మెరిట్ స్కాలర్షిప్ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం 9వ తరగతి నుండి12వ తరగతి వరకు ప్రతి సంవత్సరం12,000 వేల చొప్పున స్కాలర్షిప్ అందించడం జరుగుతుందని,ఇది విద్యార్థుల ఉన్నత విద్యకు మెరుగైన తోడ్పాటును అందిస్తుందని తెలిపారు.స్కాలర్షిప్ సాధించిన విద్యార్థిని పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థుల అభినందించారు.మునుముందు మరిన్ని మంచి అవకాశాలు రావాలని ఆకర్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో ఎలక్ట్రిసిటీ ఏఈ మామిడిశెట్టి శ్రీనివాస్ రావు.



**నాంపల్లి,హైదరాబాద్, ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మాసబ్ ట్యాంక్ లోని విద్యుత్ శాఖా కార్యాలయ ఏఈ మామిడి శెట్టి శ్రీనివాస్ రావు ఏసీబీ వలలో చిక్కారు.ఓ మీటర్ ట్యాంపరిఁగ్ విషయంలో బాధితుడి నుంచి 16వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పన్నిన వలలో పట్టుబడ్డాడు.ఈ సందర్భంగా ఏసీబీ హైదరాబాద్ నగర డి.ఎస్.పి గంగసాని శ్రీధర మాట్లాడుతూ...4రోజుల క్రితం బాధితుడి వచ్చి సమస్యను వివరిస్తూ..మాసబ్ ట్యాంక్ లోని విద్యుత్ శాఖా కార్యాలయ ఏఈ తమ మీటర్ ట్యాపరింగ్ జరిగిందని కేసు నమోదు చేస్తామని,భయభ్రాంతులకు గురిచేస్తూ,బేరసారానికి వచ్చి రూ.17వేలు డిమాండ్ చేసాడని వివరించగా,అతనికి 16వేలు ఇచ్చి పంపించడం జరిగిందని,వినియోగదారుడి రాకను గమనించి సదరు అధికారి కార్యాలయం క్రిందికి వచ్చి 16వేలు తీసుకొంటుండగా సిబ్బంధితో కలసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందని తెలిపారు.కేసు నమోదు చేసి న్యాయస్థానంలో ప్రవేశ పెట్టడం జరుగుతోందని ఆయన తెలిపారు.

## యూనియన్ కార్యక్రమాలకు స్పీడ్ పెంచుతున్న టీఎన్జీవో నాయకులు



**మంచిర్యాల,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లాలోని టీఎన్జీవో నాయకులు తమ సంఘం కార్యక్రమాలను వేగవంతంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వంలోని ప్రతి విభాగంలో పనిచేస్తున్న నాన్ గెజిటెడ్ అధికారులను కలుపుకొని వెళ్లడం వారు పడుతున్న బాధలను ఎప్పటికప్పుడు పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం,వారి బాగోగులను తెలుసుకొని సమస్యలు ఏమైనా ఉత్పన్నమైతే ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటిని సరి చేయడం, అలాగే ఇటీవలే కార్పొరేషన్ ఎన్నికలలో గెలిచిన కార్పొరేటర్ లను కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.అలాగే రెవెన్యూశాఖలో టైపిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్లను కొనసాగించాలని, ఆపరేటర్లు టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీహరిని కలిసి వినతిపత్రం సమర్పించారు.అందుకు టిఎన్జిఓ జిల్లా నాయకులు గడియం శ్రీహరి మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు తమకు ఇచ్చిన వినతి పత్రాన్నిపై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు

## శ్రీచండీ రేణుక ఎల్లమ్మకు ముక్కుచెల్లించుకున్న భానురి ఆంజనేయులుగౌడ్



**శివంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట మండలంలోని చండి గ్రామంలో కొలువైన గ్రామదేవత శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారికి యాట మొక్కును చండిగ్రామ వాస్తవ్యులు భానూరి ఆంజనేయులు గౌడ్,భానూరి మల్లేష్ గౌడ్,మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మొక్కును చెల్లించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో మొక్కను చెల్లించుకున్నామని రేణుక ఎల్లమ్మతల్లి ఆశీస్సులతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించండి..

చాలీచాలని పెన్షన్ తో వయోభారంలో ఇబ్బందులు..
మెరుగైన వైద్య సౌకర్యాలు అందక తనువుచాలిస్తున్న రిటైర్డ్ కార్మికులు




**మందమర్రి,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** సింగరేణి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని గత కొన్ని సంవత్సరాలు గా కోరుతూనే ఉన్నప్పటికీ గత ప్రస్తుత ప్రభుత్వాలు వారిని కనికరించటం లేదు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రత్యేకంగా నగదు రహిత ఆరోగ్య భీమాపథకం ప్రవేశపెట్టడం చాలా సంతోషకరమైన విషయం.దీనివలన దాదాపు 8 లక్షల మందికి లబ్ధి జరుగుతుంది.ఇదే రీతిలో సింగరేణి డిటైర్డ్ ఉద్యోగులకు కూడా ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలని గత కొన్ని సంవత్సరాలుగా కోరుతూనే ఉన్నారు.ప్రస్తుతం నలభై వేల రూపాయల చెల్లింపుతో జీవితాంతం భార్యాభర్తలు ఇరువురికి కలిపి 8లక్షల బీమా సౌకర్యం (సిపిఆర్ఎంఎస్) కల్పిస్తున్నారు.అయితే కొన్ని దీర్ఘకాల వ్యాధులకు ఉచితంగానే వైద్య సౌకర్యాలు కల్పిస్తున్నారు. సింగరేణి దవాఖానాల లో ఉచితంగా అవుట్ పేషంట్ వైద్య సౌకర్యాలు అందిస్తున్నారు.దినదినం పెరుగుతున్న వైద్య ఖర్చులతో,కొత్తగా పుట్టుక వస్తున్న రోగాలకు ఈ ఎనిమిది లక్షలు సరిపోవడం లేదు. ఫలితంగా సరియైన వైద్యం కోసం తల్లడిల్లి అల్లాడిపోతున్నారు.చాలీచాలని పెన్షన్ తో వయోభారంలో రోగాలకు సరియైన వైద్యం చేయించుకోలేక బ్రతుకుతును కొనసాగిస్తున్నారు. మెరుగైన ఉచిత వైద్యసౌకర్యాలు కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు,డాక్టర్ వివేక్ వెంకట స్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,లకు అనేకసార్లు మొరపెట్టుకున్నారు.ప్రజా పాలన ప్రజావాణి కార్యక్రమాల్లో కూడా అనేక విజ్ఞాపన పత్రాలు అందజేశారు.గత శాసనసభ సమావేశాలలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మాన కొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ఫలితం శూన్యం..నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్ కు కూడా వీరి దీనగాధను వినిపించారు. సింగరేణి రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ప్రత్యేక ప్రతిపత్తిగల సంస్థ రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి,సింగరేణి ఇతోదికముగా నిధులు సమకూరుస్తుంది కానీ సంస్థ నుండి వేరుపడిన రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమం పట్ల దృష్టి సారించడం లేదు. తెలంగాణ అభివృద్ధికి తోడ్పడుతున్న విధంగా సంస్థ లాభాలకు పునాదులు వేసిన స్వంత రిటైర్డ్ ఉద్యోగులకు సైతం వైద్య సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు సత్వరమే చేపట్టాలి.అలాగే హైదరాబాదులో ఏర్పాటు చేయనున్న సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని విధముల ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలనేది వారి ప్రధాన విజ్ఞప్తి. మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పిస్తారని చాలామంది ఆశతో ఎదురుచూసి ఫలాలు అందకుండానే తనువుచాలిస్తున్నారు.ప్రకృతికి విరుద్ధంగా గాలి వెలుతురు లేని చోట విధులు నిర్వహించారు.చేసిన కష్టాన్ని గుర్తించి కోల్ ఇండియాతో సంబంధం లేకుండా వీరి దీనగాధను అర్ధం చేసుకుని సింగరేణి ఆధ్వర్యంలో మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించుటకు సానుభూతితో పరిశీలించాలని పదవి విరమణ పొందిన సింగరేణి ఉద్యోగులు ప్రభుత్వాన్ని వేడుకుంటు న్నారు.

# గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకం..

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య





**మంచిర్యాల,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేస్తూ గ్రామస్థాయి పరిపాలనలో జిపిఓల పాత్ర కీలకమైనదని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో జిపిఓ/ ఆర్ఐయాప్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి తహసిల్దార్ మల్లికార్జున్,ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్ లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ....గతంలో వి.ఆర్.ఓ., వి.ఆర్.ఏ.లుగా సేవలు అందించిన వారు గ్రామంలో జరిగే అన్ని విషయాలను ప్రభుత్వానికి అందించి ప్రజా సంక్షేమం కోసం చర్యలు తీసుకునేందుకు గ్రామ పాలన అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు.గ్రామస్థాయిలో ధ్రువప త్రాల జారీ, లబ్ధిదారుల ఎంపిక జిపిఓల ద్వారా చేయడం జరుగుతుందని తెలిపారు .కులం, ఆదాయం ఇతర ధ్రువపత్రాల కొరకు మీ సేవా ద్వారా అందిన దరఖాస్తులను యాప్ ద్వారా పరిశీలించి పరిష్కరించవచ్చని,తద్వారా సమయం ఆదావుతుందని ,పారదర్శకంగా ఉంటుందని తెలిపారు.భూసమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటుందని,ఈ క్రమంలో ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని తెలిపారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని,గత అనుభవం దృష్ట్యా రికార్డులపై గ్రామ పాలన అధికారులు అవగాహన కలిగి ఉన్నారని,ఈ మేరకు సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని ,పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు.గ్రామస్థాయిలో సర్వేయర్ కు సహాయకులుగా వెళ్లవలసి ఉంటుందని,తద్వారా గ్రామ సంబంధిత భూములపై అవగాహన పొందుతుందని ,గ్రామ పాలన అధికారులు తమ విధులు, అధికారాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.విరాసత్,ముటేషన్ల విషయంలో మోకా మీద విచారణ జరపాలని సూచించారు.విధుల విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## 26న రవీంద్రభారతి వేదికగా సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ 22వ వార్షికోత్సవ వేడుకలు..



**నాంపల్లి,హైదరాబాద్ ,ఫిబ్రవరి24( సూర్యరేఖ)** జియాగూ డ డివిజన్ పరిధి లోని సరస్వతి విద్యానికేతన్ హై స్కూల్ 22వ వార్షికోత్సవ వేడుకలు హైదరాబాద్ యందలి సైఫాబాద్ ప్రాంతం లోని రవీంద్రభారతి వేదికగా ఈనెల 26,గురువారం మధ్యాహ్నం1:30 నుండి సాయంత్రం 5:00 వరకు ఘనంగా నిర్వహించడం జరుగుతోందని సరస్వతీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాల పాఠశాల డైరెక్టర్,కరస్పాండెంట్ బాల్ రాజ్ కావులే పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అతిధులకు,ప్రముఖులకు ఆహ్వానాలు అందజే యడం జరిగిందన్నారు.వార్షిక కోత్సవ వేడుకలకు ముఖ్యఅతిధిగా అంబర్పే ట ఎమ్మెల్యే కలేరు వెంకటేశం,గౌరవనీయ అతిథులుగా తెలంగాణ ప్రభుత్వం,కమిషనర్ ఆఫ్ కాలేజి ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ ప్రొఫెసర్ డిఎస్ఆర్ రాజేందర్ సింగ్,అతిథులుగా ట్రస్మా హైదరాబాదు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.గాలయ్య,జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బోహిని దర్శన్,ట్రస్మా ఆసిఫ్ నగర్ మండల కమిటీ అద్యక్షులు రవికుమార్ కాపూరి,ఆసిఫ్ నగర్ మండల కార్యదర్శి టి.జితేందర్ సింగ్,మానవ హక్కుల కార్యకర్త పి.ఎం.రాజు,టిడిపి జియాగూడ డివిజన్ అధ్యక్షుడ కలేరు నర్సింగ్ రావు,అంబర్పేట్ క్షత్రియ రాజ్పుత్ ట్రస్ట్ బోర్డు కార్యదర్శి ఠాకూర్ రఘునందన్ సింగ్,యోగా గోల్డ్ మెడల్ గ్రహీత సందీప్ కుమార్ తదితరులు పాల్గొంటారని పాఠశాల కరస్పాండెంట్ బల్ రాజ్ కవులే పేర్కొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంటరీ జనసేన పార్టీ ఇన్చార్జిగా సంపత్ నాయక్.







**కామారెడ్డి,ఫిబ్రవరి24(సూర్యరేఖ** జనసేన పార్టీ జహీరాబాద్ పార్లమెంటరీ ఇంచార్జిగా సంపత్ నాయక్ నియమితులయ్యారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జహీరాబాద్ పార్లమెంటరీ పరిధిలో 7 నియోజకవ ర్గాలకు సంపత్ నాయక్ కోఆర్డినేటర్ గా పనిచేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు ఈనెల 26నుండి ప్రారంభమై సభ్యత నమోదు కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు వీర మహిళలు పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతం చేయాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఎన్. మల్లేష్ ఒక ప్రకటనలో తెలిపారు.పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ తరపున రూ.5లక్షల ఇన్సూరెన్స్ పథకం వర్తిస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసే సభ్యత్వ నమోదు చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## డ్రైనేజీ పనులు పూర్తయ్యాకే రోడ్డు పనులు ప్రారంభిస్తాం..

బీఆర్ఎస్ నేత సాయిజన్ శేఖర్



**ఉప్పల్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** బాబానగర్,హనుమాన్ నగర్ బార్డర్లలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి వచ్చాయి.నూడిల్స్ వీధి మరియు ఐస్ ఫ్యాక్టరీ పక్కన వీధిలలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. డ్రైనేజీ పనులు పూర్తి చేసిన తర్వాతే రోడ్లు వేయాలని స్థానికులు మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తీసుకోవచ్చారు.రోడ్డు నిర్మాణ పనులను అప్పటివరకు ఆపాలని కాంట్రాక్టర్,అధికారులకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ విషయం తెలియజేశారు.రెండు వీధుల్లో కూడ డ్రైనేజీ కొరకు నిధులు మంజూరు అయ్యాయని తక్షణమే పనులు ప్రారంభించాలని జలమండలి మేనేజర్ ను ఫోన్ ద్వారా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాబా నగర్ మరియు హనుమాన్ నగర్,బస్తివాసులు పాల్గొన్నారు.

## నూతన వధూ వరులను ఆశీర్వదించిన నవరత్న ఇండోరియా..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)**సీతారామ్ బాగ్ ప్రాంతంలోని ద్రోపతి గార్డన్ లో గజానంద చౌదరి పుత్రుడు అమరనాథ చౌదరీతో శివనాథ్ కుమ్భవాలే పుత్రిక కరిష్మాదేవి వివాహం మరొకటి నందకిశోర్ చౌదరి పుత్రుడు విశాల్ చౌదరీతో హర్షనాథ్ చౌదరి పుత్రిక ఐశ్వర్యల వివాహాలా మహోత్సవంలో శ్రీపరశురామ సేవా మండల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు నవరత్న ఇండోరియా బృందంతో పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన వధూ వరులు ఆయురారోగ్యాలతో,పిల్లాపాపలతో,సుఖ సంతోషాలతో,నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ దీవించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో లోకేశ్ ఇండోరియా తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతకు సహకరించాలి..

సర్పంచ్ మదేవి



**నాగల్ గిద్ద,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** కేశ్వర్ గ్రామంలో జెసిబి సహాయంతో పిచ్చిమొక్కలు తొలగిస్తున్న పచ్చదనం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలని మండల పరిధిలోని కేశ్వర్ గ్రామ సర్పంచ్ మదేవి అన్నారు.మంగళవారం మొక్కలను తొలగించడంతోపాటు గ్రామంలో నెలకొన్న అపరిశుభ్రతను జెసిబి సాయంతో తొలగించారు.ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో న్యాయవాది సంజీవ్ కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్ సంజీవరెడ్డి ,నాయకులు రవి పాల్గొన్నారు

## నూతన ట్రాన్స్ఫారం ప్రారంభించిన ఎమ్మెల్యే



**శివంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** శివంపేట మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ఉండడానికి నూతన ట్రాన్స్ఫార్మర్ను లక్ష్మారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలు విద్యుత్ గురించి ఎలాంటి ఇబ్బందులు పడకుండా నూతన ట్రాన్స్ఫర్ ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల కొమురయ్య,ఉపసర్పంచ్ శ్రీలత-శ్రీనివాస్, వార్డు సభ్యులు సతీష్ యాదవ్,అంజాగౌడ్,సాయిలు, సింగిరెడ్డి వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ బొల్ల బిక్షపతి, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి,కార్యకర్తలు యుద్ధంరెడ్డి, రామచంద్రగౌడ్,హనుమంత్ రెడ్డి,సింగిరెడ్డి శ్రీనివాసరెడ్డి,రవీందర్ రెడ్డి,బుచ్చిరెడ్డి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక మంత్రి వివేక్ ను విమర్శించడం తగదు

**మందమర్రి,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ ఎంపిక విషయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి జి.వివేక్ వెంకటస్వామిని విమర్శించడం తగదని,వారు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని పట్టణ కాంగ్రెస్ నాయకులు ఖండించారు.పట్టణంలోని ఎమ్మెల్యే బి 1క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్,ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సోత్కు సుదర్శన్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పుల్లూరి లక్ష్మణ్,జిల్లా నాయకులు పైడిమల్ల నర్సింగ్,లు మాట్లాడుతూ... మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీకి 7గురు కౌన్సిలర్లు ఉన్నారని,బిఆర్ఎస్ సిపిఐ కూటమికి 14మంది కౌన్సిలర్లు ఉన్నారని,అయినప్పటికీ చైర్ పర్సన్ ఎన్నిక విషయంలో భయం ఎందుకని ప్రశ్నించారు. బిఆర్ఎస్ సిపిఐ కూటమిలో ఉన్న14 మంది కౌన్సిలర్లలో ఇద్దరిని బాల్క సుమన్ బలవంతంగా బెదిరించి,వారిని ఒక చోట నిర్బంధించి,కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయకూడదని ఒత్తిడి తెచ్చినట్లు




వారు ఆరోపించారు.చైర్ పర్సన్ ఎన్నిక సందర్భంగా బెదిరింపులకు గురైన సభ్యులు ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చేతులు ఎత్తి ఓటు వేస్తారో, మున్సిపల్ చైర్మన్ పదవి జారిపో తుందనే భయంతోనే కావాలనే క్యాతనపల్లి ఫ్లైఓవర్ వద్ద మంత్రి వాహనంపై,పోలీసుల వాహనాలపై, పోలీసులపై, అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై రాళ్ల దాడికి పాల్పడ్డారని వారు విరుచుకు పడ్డారు. బిఆర్ఎస్ నాయకులకు భయం లేకపోతే, చైర్మన్ పదవి మీకే వస్తుందని నమ్మకం ఉంటే, ఇలాంటి దాడులు చేయాల్సిన అవసరం ఎందుకు అని వారు ప్రశ్నించారు.ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని వారు మండిపడ్డారు.దాడుల సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహరించారని,అనవసర ఆరోపణలు ,దాడులు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వారు స్పష్టం చేశారు.మంత్రిపై అనవసర విమర్శలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# దిష్టిబొమ్మల దహనం వరకు వెళ్లిన రాజకీయాలు..

**ఇస్నాపూర్ లో వేడెక్కిన పోరు..**
**ఇస్నాపూర్ ఘటనపై బీజేపీ ఘాటు ఖండన..**
**ఎంపీ రఘునందన్ రావుపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం దురదృష్టకరం..**

**రామాయంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** స్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలు రాజకీ య వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ముఖ్యం గా ఎంపీ రఘునందన్ రావుపై సోషల్ మీడియా లో వ్యక్తిగత విమర్శలు చేయడం,దిష్టిబొమ్మలు దహనం చేయడం వంటి చర్యలను భారతీయ జనతాపార్టీ తీవ్రంగా ఖండించింది.ప్రజాస్వామ్య వ్యవస్థలో అభిప్రాయ భేదాలు సహజమే గానీ,వ్యక్తి ప్రతిష్ఠను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సరికాదని బీజేపీ నేతలు స్పష్టం చేశారు.బీజేపీ జాతీయ విధానం ప్రకారం కాంగ్రెస్ వ్యతిరేక పోరాటమే తమ రాజకీయ ధ్యేయమని ,ఇస్నాపూర్‌లో కూడా అదే విధానాన్ని అనుసరించి ఓటు వేశారని పేర్కొన్నారు."వ్యక్తికి వ్యతిరేకంగా కాదు, కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగానే మా ఎంపీ ఓటు వేశారు"అని బీజేపీ వర్గాలు స్పష్టం చేశాయి.ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు, ముఖ్యంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి గౌరవ ప్రదంగా ఎనిమిది ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చిన పార్టీ



బీజేపీనేనని గుర్తు చేశారు.బీసీల్లో ముదిరాజులు ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అనేక వేదికల్లో ఎంపీ రఘునందన్ రావు స్వయంగా ప్రస్తావించారని తెలిపారు. సిద్దిపేట, దుబ్బాక, రామాయంపేట,మెదక్ ప్రాంతాల్లో జరిగిన ముదిరాజ్ మహాసభల్లో కూడా బీసీల హక్కుల కోసం గళమెత్తిన వ్యక్తి రఘునందన్ రావేనని పేర్కొన్నారు. ఇస్నాపూర్‌లో బీసీ సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికే ఓటు వేసిన నేపథ్యంలో "బీసీ వ్యతిరేకి" అనే ముద్ర వేయడం సిగ్గుచేటని బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. "ముదిరాజులు ఇటీవల కాలంలో పెద్దఎత్తున బీజేపీకి మద్దతు తెలుపుతూ సర్పంచులు, కౌన్సిలర్లు,స్థానిక సంస్థల అభ్యర్థులుగా ముందుకు వస్తుండటం కొందరికి అసహనం కలిగిస్తోంది. అదే అసహనం దుష్ప్రచారానికి దారి తీసింది"అని విమర్శించారు.అనవసర రాద్ధాంతాలతో పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీయాలని ప్రయత్నించడం రాజకీయ పరిపక్వత కాదని,కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల కుట్రపూరిత రాజకీయాలకు ప్రజలు మోసపోరని హెచ్చరించారు.గతంలో ఇబ్బందుల్లో ఉన్నప్పుడు బీజేపీ అండగా నిలిచిన విషయాలను మర్చిపోవద్దని కూడా సూచించారు. "రాజకీయాల్లో ఆరోపణలు,విమర్శలు సహజం.కానీ వ్యక్తిగత దూషణలు,దిష్టిబొమ్మల దహనం వంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మేలు చేయవు.బీజేపీ మొదటి నుంచి కాంగ్రెస్‌కు ప్రత్యర్థి పార్టీ.అదే విధానాన్ని అనుసరించి మా ఎంపీ ఓటు వేశారు. దాన్ని వక్రీకరించడం సరికాదు"అని స్పష్టం చేశారు. ఎంపీపై చేస్తున్న ఆరోపణలను భారతీయ జనతా పార్టీ ఘాటుగా ఖండిస్తూ,సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం నిలిపివేయాలని, సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేసింది.

# ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సక్రమంగా నిర్వహించాలి..

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**

**రంగారెడ్డి,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** ఈనెల 25వ తేదీ బుధవారం నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ఎలాంటి చిన్న తప్పిదాలకు తవ్వివకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత ఆర్డీఓలు ఎంపిడిఓలు, ఆర్.సి.లు,పోలీస్ శాఖ అధికారులు ,విద్యుత్ అధికారులు,విద్యాశాఖ అధికారులు ,సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ పరీక్షల పై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 25వ తేదీ బుధవారం నుండి మార్చ్ 18వ తేదీ వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని, డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు.ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు




.పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు.పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు. జిల్లాలో 200పరీక్షా కేంద్రాల ద్వారా 84,301మంది మొదటి సంవత్సరం విద్యార్థులు, 70,171మంది రెండవ సంవత్సరం విద్యార్థులు, జిల్లాలో మొత్తం 1,54,472 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,31 ప్రశ్నపత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు.ప్రతి పరీక్ష కేంద్రంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని,మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని,పరీక్షా పరీక్షా సమయంలో జీరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యుత్శాఖ అధికారు లు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాల ని ఆదేశించారు. పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచిం చారు. పరీక్షాకేంద్రాలలో అవసరమైన మంచినీ రు,ఫాన్స్, టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రీక్ష కేంద్రా ల్లోకి ఎవ్వరూ కూడా మొబైల్ ఫోన్స్ తీసుకెళ్లకూ డదని, విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికాలు,ముఖ్యంగా మొబైల్ ఫోన్లు తీసుకెళ్లకుండా పరిశీలించాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డీఓలు జగదీశ్వర్ రెడ్డి,అనంత్ రెడ్డి,సరిత,మున్సిపల్ కమిషనర్లు,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యానాయక్, విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు,వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి,పోలీస్ అధికారులు, పోస్టల్ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమకారులకై హైకోర్టు తీర్పు ఉత్తర్వులు ప్రభుత్వం పాటించాలి..



**నాంపల్లి,హైదరాబాద్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరాటాలు చేసిన మలిదశ ఉద్యమకారులకై హైకోర్టు తీర్పు అభినందనీయం భారత రాష్ట్ర సమితి కార్వాన్ నియోజకవర్గం ఇంచార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జీవన్ సింగ్ మాట్లాడుతూ..తొలి దశ ఉద్యమంలో 1969లో 369 మంది,మలిదశ ఉద్యమం 2001నుండి మొదలై పోరాటం ఉధృతమైన 2009వ సంవత్సరం నుండి 2014 వరకు రాష్ట్రం కొరకు బలిదానాలు చేసుకున్న 1200 మంది పైచిలుకు అమరులైన కుటుంబాలకు ఈ తీర్పు అంకితం అన్నారు.తెలంగాణ సాధనలో పోరాడిన ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలము,పెన్షన్లు ఇతరత్రా సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు అందజేసిందన్నారు.ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా హైకోర్టు ఉద్యమకారులు వెళ్లడం జరిగిందని,ఉద్యమకారుల తరపున లాయర్ వాదించడం జరిగినదని,ఇట్టి పిటిషన్ను పై హైకోర్టు న్యాయమూర్తి తీర్పు ఇవ్వడం జరిగినదని, ఉద్యమకారులకై న్యాయమైన తీర్పును ఇచ్చినందుకు గాను న్యాయమూర్తికి, లాయర్ కి ఠాకూర్ జీవన్ సింగ్ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

## చిన్నారి మృతికి నివాళులు..

**చిన్నారిని చంపినోళ్లను వదిలిపెట్టొద్దు..**
**ఆరాంఘర్ లో కొవ్వొత్తుల ప్రదర్శన**
**నిందితులపై మర్డర్ కేసు నమోదు చేయాలని డిమాండ్..**
**రాజేంద్రనగర్ రజక సంఘం నేతలు**



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో దాడికి బలైన చిన్నారి మృతికి జోహార్లు అర్పిస్తూ రాజేంద్రనగర్ రజక సంఘం నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు .సోమవారం పసిబిడ్డను చంపిన సర్పంచ్ తుకారాంరెడ్డి,సతీష్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,మధురెడ్డి,లపై మర్డర్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని ఆరాంఘర్ చౌరస్తాలో రజక సంఘ నాయకులు అందరూ కలిసి ఆ కుటుంబానికి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు మాట్లాడుతూ...కొమ్మెర గ్రామంలో మల్లన్న స్వామి జాతరలో కుల వివక్ష చూపుతూ ఆలయానికి వెళ్లిన వారిపై దాడి చేసి రెండు నెలల చిన్నారిని హత్య చేసారని మండిపడ్డారు.చిన్నారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పెండ్యాల శ్రీధర్,బొమ్మరాజు నరసింహ,వల్లూరి శ్రీనివాస్ సింగారం మురళి,జ్ఞానేశ్వర్,తుక్కుగూడ శీను,వేణుగోపాల్,గండయ్యా,శ్రీశైలం,పడకంటి శంకరీ రాంచెందర్, వియు రమేష్,సందీప్,శంకర్ మణికిరాద్రి. అజయ్, రఘువెందర్, శివయస్సు ఎల్లయ్యు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిషన్ వెంటనే సుమోటగా కేసు నమోదు చేయాలి..

**కుమ్మెర గ్రామంలో రజకులపై దాడి చేసిన అగ్రకుల వ్యక్తులను ఎన్కౌంటర్ చేయాలి..**
**బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం.**




**రామయంపేట, ఫిబ్రవరి24( సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్రంలో కొమ్మెర గ్రామంలోని మల్లన్న జాతరలో జరిగిన అగ్రకుల అహంకారుల దాడులను మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది.ఏ యుగంలో ఉన్నాము ఒక్కసారి గుర్తుతెరిగి ముందుకు సాగాలని ,నేను అగ్రకులాలను కోరుతున్నాం ..ఈ అగ్రకుల దాడిని సభ్య సమాజం ఖండించాలని ఈ దాడిలో పసిపాప మరణించడం చాలా బాధాకరం,ఇటువంటివారిని ఎన్కౌంటర్ చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ విధంగా భవిష్యత్తులో అగ్రకులాల ఆగడాలు ఆపకపోతే తిరగబడక తప్పదు బీసీలందరూ ఏకమైతే ఊపితే కొట్టుకుపోయే జాతి అగ్రకుల పెత్తనం సాగనివ్వం జాగ్రత్త అని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బీసీ సంఘం గౌర అధ్యక్షుడు మెట్టు గంగారం,జిల్లా రజక సంఘం అధ్యక్షుడు సంగు స్వామి,రామాయంపేట పట్టణ బీసీ సంఘం అధ్యక్షులు పచ్చుంటి రాము,రజక సంఘం గౌరవ అధ్యక్షులు మ్యాటర్ కిషన్,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ పాతూరి రాజు,బీసీ సంఘం నాయకుడు మెట్టు శ్రీనివాస్,రజక సంఘం నాయకులు,బీసీ సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ చట్ట ప్రకారమే ముందుకు వెళ్తాం..

మూసీ సుందరీకరణకు 83 ఎకరాల భూసేకరణ..
బాధితులకు అనుకూలంగానే నష్టపరిహారం ఇస్తాం..
అసత్య ప్రచారాలను నమ్మొద్దు..
మధుపార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ బఫన్ జోన్లో ఉంది..
మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టులో భాగంగా కిస్మత్‌పురా,బండ్లగూడ ప్రాంతాల్లో భూసేకరణకు నోటిఫికేషన్లు జారీ..విలేకర్ల సమావేశంలో రాజేంద్రనగర్ ఆర్డివో వెంకట్ రెడ్డి వెల్లడి





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** భూసేకరణ చట్ట ప్రకారమే ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు, బాధితులను అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకోవడానికి సిద్ధంగా ఉందని రాజేంద్రనగర్ ఆర్డిఓ వెంకట్ రెడ్డి వివరించారు.మంగళవారం రాజేంద్రనగర్ ఆర్డివో కార్యాలయంలో గండిపేట ఎంఆర్ఓ శ్రీనివాస్ రెడ్డి,తో కలిసి ఆర్డిఓ వెంకట్ రెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.మూసీ సుందరికరణలో భాగంగా రాజేంద్రనగర్, గండపేట మండలంలో మూసి పరిహార ప్రాంతాల్లో భూసేకరణ చట్ట ప్రకారమే భూసేకరణ చేయడం జరుగుతుందని అసత్య ప్రచారాలను నమ్మి మోస పోవద్దని బాధితులకు న్యాయం జరిగే విధంగానే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. గండిపేట మండలంలో కిస్మత్పూర్ 19ఎకరాల10 గుంటలు,దర్గా గ్రామాలలో 24 ఎకారాల34 గుంటల భూసేకరణ చేయడానికి ప్రాథమిక నోటిసుఫికేషన్ ఇవ్వడం జరిగిందని బండి కింద500 మీటర్స్ లోపల ఉన్న స్థలంలో నిర్మాణాలకు అవకాశం లేదు.కాబట్టి అలాంటి భూములను గుర్తించి నష్టపరిహరం చెల్లించి తీసుకోవడం జరుగుతుందని,అదేవిధంగా బండ్లగూడ జాగిర్,ఉప్పర్పల్లి,హైదరూడలలో 42 ఏకరాలకు కూడా పాథమిక నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, మూసి ఇరువైపుల ఉన్న 50మీటర్ల వరకు భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణ చేస్తామని అన్నారు.మొత్తం 83ఎకరాలు 10గుంటల భూమిన్ని స్వాధీనం చేసుకోబోతున్నామని రైతులు,భూ బాధితులకు సరైన పరిహారం అందిజేస్తామని హామి ఇచ్చారు.

**మధుపార్క్ రిడ్జ్ ఆపార్ట్మెంట్ మూసి బఫన్ జోన్లో ఉంది..**

మూసి సుందరికరణలో భాగంగా ప్రభుత్వం భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడంతో గత కొన్ని రోజులుగా మధుపార్క్ రిడ్జ్ అపార్ట్మెంట్ వాసులు ఆందోళన చెందుతున్నారు.ఈ వియంపై ఆర్డిఓ వెంకట్ రెడ్డి స్పందించారు.మధుపార్క్ అపార్ట్మెంట్ ఆరు ఏకరాల విస్తీర్ణంలో ఉందని సుమారు రెండున్నర ఎకరాలు పూర్తిగా మూసి బఫర్ జోన్లోనే ఉందని గతంలో అనుమతులు పొంది నిర్మించినప్పుటికీ,ప్రస్తుతం ప్రాజెక్టు నిబంధనల దృష్ట్యా దీనిని స్వాధీనం చేసుకోక తప్పదన్నారు. వీటితో పాటు బండ్లగూడ జాగీర్,ఉప్పరపల్లి పరిధిలో ఉన్న నిర్మాణాలను కూడా త్వరలోనే స్వాధీనం చేసుకోనున్నట్లు ఆయన తెలిపారు .భూసేకరణ చట్టం ప్రకారం బాధితులతో మాట్లాడిన తర్వాతనే వారికి అనుకూలంగానే నష్టపరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చిన 60 రోజుల్లోపు ప్రభావిత ప్రాంతాల ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ పూర్తి చేస్తామని ఆ తర్వాతే తుది నిర్ణయం తీసుకుని నిర్మాణాలను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మూసి తీర ప్రాంతాల అభివృద్ధికి ప్రజలు న హకరించాలని ఆర్డివో విజ్ఞప్తి చేశారు.

**50 మీటర్ల పరిధిలో ఉంటే అంతే..**

మూసీనది సరిహద్దుల నుంచి 50మీటర్ల లోపల ఉన్న అన్ని నివాసాలు,ఇతర నిర్మాణాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆర్డీవో వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ ప్రక్రియను పారదర్శకగా నిర్వహించేందుకు దశలవారీగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.భూసేకరణ ప్రక్రియలో భాగంగా బాధితుల అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.ప్రాథమిక నోటిఫికేషన్ ఇచ్చిన 60 రోజుల్లోపు ప్రభావిత ప్రాంతాల ప్రజల నుంచి అభిప్రాయ సేకరణ పూర్తి చేస్తామని అన్నారు.ఆ తర్వాతే తుది నిర్ణయం తీసుకుని నిర్మాణాలను స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మూసీ తీర ప్రాంతాల అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆర్డీవో వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి..







మెదక్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాటు పూర్తి..
రామాయంపేట మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలను సందర్శించిన
జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**రామాయంపేట,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 28ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాటు అయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ...పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ కెమెరాలు, త్రాగునీటి, విద్యుత్తు,మెడికల్ కిట్ అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.పరీక్షకు ముందు తర్వాత ప్రత్యేక పోలీస్ ఎస్కార్ట్ వాహనం ద్వారా పరీక్ష పేపర్లు తరలించాలన్నారు.విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలను చేరుకొని ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలన్నారు.ఈ కార్యక్రమం లో తాహాసిల్దార్ రజనీ,కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్ఐ రైతు ఉత్సవ పథకమును తెలంగాణ రైతులు ఉపయోగించుకోండి..

సిఆర్ఐ పంప్స్ సౌత్ జోన్ డీజీఎం పి.మధుసూదన్
రైతులకు పంపుసెట్లపై అవగాహన సదస్సు



**కల్లూరు,ఫిబ్రవరి24 (సూర్యరేఖ)** కల్లూరు మెయిన్ రోడ్ లోని శ్రీకిరణ్ ఎలక్ట్రికల్ సిఆర్ఐ పంప్స్ షాపును సౌత్ జోన్ డీజీఎం పి.మధుసూదన్ తనిఖీ చేసి సిఆర్ఐ పంపు వల్ల రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్తును తగ్గిసుంది,సిఆర్ఐ పంప్స్ 100 ఎకరాలలో,35 వేల కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చెందుతూ ఉంది,సిఆర్ఐ పంపు స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అయ్యింది,సౌత్ ఆఫ్రికా ఆస్ట్రేలియా చైనాలో మాకు మ్యానుఫ్యాక్చర్ యూనిట్ ఉంది,ఎక్కువ మోడల్ పంపు సెట్లు సిఆర్ఐ లోనే ఉన్నవి,ఫిబ్రవరి 16 నుండి మార్చి31 వరకు రైతు ఉత్సవం ఏర్పాటు చేయడం జరిగింది,దీనిలో భాగంగా ప్రతి వ్యవసాయ పంపు కొనుగోలుకు కచ్చితంగా బహుమతి,నమోదు చేసిన వ్యవసాయ పంప్ సెట్టుకు,లక్కీ డ్రా ద్వారా ప్రత్యేక బహుమతులు,అదనంగా మూడు నెలల గ్యారెంటీ అందించడం జరుగుతుంది,లక్కీ డ్రా ప్రతివారం నిర్వహించబడుతుంది,పేర్లు కంపెనీ వెబ్సైట్లో ప్రకటించబడతాయి,బంపర్ ప్రైజు డ్రా మూసిన తర్వాత విజేతలకు ఏప్రిల్ 26 లో ప్రకటిస్తారని వివరించారు.ఈ అవకాశాన్ని తెలంగాణ రైతులు వినియోగించుకోగలరు అని మీడియాకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ కీర్తి శ్రీనివాస్,ఏరియా మార్కెటింగ్ ఆఫీసర్ ఎల్ సురేష్,కల్లూరు కిరణ్,ఎలక్ట్రికల్ సిఆర్ఐ పంప్స్ అధినేత పతకముడి రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 2వ ఎడిషన్ సీఎం కప్2026లో సత్తాచాటిన అట్యా పాట్యా జట్టు..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** రంగారెడ్డి జిల్లా అట్యా పాట్యా జట్టు రెండవ ఎడిషన్ సీఎం కప్-2026 పోటీలలో విశిష్ట ప్రదర్శన కనబరిచి కాంస్య పతకంను సాధించింది.ఈ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ స్టేడియంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సోమవారం పతక విజేతలు రంగారెడ్డి జిల్లా అత్యాపాత్యా అసోసియేషన్ అధ్యక్షులు నాయిని పోచారం సంజీవ రెడ్డిని తుర్కయంజాల్‌లో కలుసుకున్నారు. క్రీడాకారుల ప్రతిభను అభినందించిన అధ్యక్షులు వారికి ప్రోత్సాహకంగా రూ.10 వేల నగదు బహుమతి ,మెడల్స్ అందజేసి సత్కరించారు.అఅంతేకాకుండా తుర్కయంజాల్‌లో అధ్యక్షుల నివాసంలో రంగారెడ్డి జిల్లా అత్యా పాత్యా అసోసియేషన్ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సంఘం కార్యకలాపాలు సమీక్షించగా భవిష్యత్‌లో అట్యా పాట్యా క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు.సీఎం కప్ 2025-బాలుర జట్టుకు నగదు ప్రోత్సాహకమని తెలిపారు.సీఎం కప్ 2025 పోటీలలో 2వ విభాగం అత్య పత్య క్రీడల్లో ప్రతిభ కనబరచి 3వ స్థానం సాధించిన రంగారెడ్డి బాలుర జట్టును ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ వారికి రూ.10వేల నగదు పురస్కారం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ప్రభాకర్,కోశాదికారి చైతన్య, మహేంద్ర,నరసింహ,మహేశ్వరి,పవన్, మనోజ్,మహేష్ లు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు.క్రీడాకారుల విజయాన్ని సంఘం అభినందిస్తూ, జిల్లా స్థాయిలో అట్యా పాట్యా క్రీడాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సంఘం ప్రతినిధులు తెలిపారు.

## పరీక్ష కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలి..

అదనపు డిజిపి




**రంగారెడ్డి,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** పరీక్ష కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని అదనపు డిజిపి అన్నారు.ఈ సందర్భంగా అదనపు డిజిపి మాట్లాడుతూ...పరీక్ష కేంద్రాలు,స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని,పరీక్ష సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచాలని తెలిపారు.రాష్ట్ర సరిహద్దులలో గల పరీక్ష కేంద్రాల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ...జిల్లాలో పరీక్షలను సజావుగా సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి చేపట్టవలసిన చర్యలపై తగు సూచనలు జారీ చేసినట్లు తెలిపారు.ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కొరకు జిల్లాలో 200 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,జిల్లాలో మొత్తం 1,54,472మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షల సమయంలో విద్యార్థుల ఆరోగ్యంపట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, విద్యార్థినీ,విద్యార్థులు పరీక్ష నిబంధనలను పాటించేలా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.జిల్లాలో వార్షిక పరీక్షలు విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్,విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు,వైద్య ఆరోగ్య శాఖ అధికారి లలితా దేవి,పోలీస్ అధికారులు,పోస్టల్ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఢీకొనడంతో తీవ్రగాయాలు

సంజీవని వైద్యుల సమయస్ఫూర్తితో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ నరసయ్య..



**రామాయంపేట, ఫిబ్రవరి24( సూర్యరేఖ)** రామాయంపేట పట్టణం లోని కామారెడ్డి రోడ్డులో వినాయక ఫంక్షన్ హాల్ ఎదురుగా సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ప్రాణాల ను సంజీవని ఆసుపత్రి వైద్యులు సమయస్ఫూర్తితో కాపాడారు .కామా రెడ్డి జిల్లా ఇసనపల్లి గ్రామానికి చెందిన రథాల నరసయ్య(43) ద్విచక్ర వాహనంపై ప్రయాణి స్తుండగా ట్రాక్టర్ ఢీకొనడంతో రోడ్డుపై పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు.ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి సంజీవని ఆసుపత్రి వైద్యులకు సమాచారం అందించారు .సమాచారం అందుకున్న వెంటనే డాక్టర్ కమల్ ఆదేశాల మేరకు డ్యూటీ డాక్టర్ నాగరాజు చౌహాన్,అనస్తీషియా అసిస్టెంట్ కళ్యాణ్‌తో కూడిన వైద్య బృందం ఘటన స్థలానికి చేరుకుని ప్రథమచికిత్స అందించారు. అనంతరం108అంబులెన్స్ సహాయంతో,పోలీసుల సహకారంతో గాయపడిన నరసయ్యను సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రిలో అత్యవసర చికిత్స అందిస్తూ గుండె, ఊపిరితిత్తుల పనితీరు నిలకడగా ఉండేందుకు ఈటీ ట్యూబ్ ద్వారా కృత్రిమశ్వాస అందించి ప్రాణాపాయం నుంచి బయటపడేలా చేశారు. వైద్యుల తక్షణ చర్యలతో నరసయ్య ప్రాణాలు నిలిచాయని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.తదుపరి మెరుగైన వైద్యం కోసం కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు ఆయనను హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంగా డాక్టర్ కమల్ మాట్లాడుతూ...ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.హెల్మెట్ వినియోగం వల్ల ప్రమాదాల సమయంలో ప్రాణనష్టం,తీవ్ర గాయాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.ఈ ఘటన రోడ్డు భద్రతపై మరోసారి అప్రమత్తం చేస్తోంది.

# బైపాస్ భూసేకరణలో నష్టపరిహారం అన్యాయం





కలెక్టర్‌ను ఆశ్రయించిన రామాయంపేట భూనిర్వాసితులు..

**మెదక్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా రామాయంపేట పట్టణంలో చేపడుతున్న బైపాస్ రోడ్డు పనుల నేపథ్యంలో భూములు కోల్పోతున్న బాధితులు మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను ఆదేశాల ప్రకారం భూసేకరణలో రిజిస్ట్రేషన్ విలువకు మూడంతలు నష్టపరిహారం చెల్లించాల్సి ఉన్నప్పటికీ,అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి తక్కువ మొత్తాన్ని మాత్రమే చెల్లించారని వారు ఆరోపించారు. 2019 సంవత్స రంలో గజం రిజిస్ట్రేషన్ విలువ రూ. 5,000 ఉండగా,దాని మూడింతలు రూ. 15,000 చెల్లించాల్సి ఉండగా కేవలం రూ. 800 మాత్రమే గజానికి చెల్లించారని ఆధారాలతో సహా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయ భూములు, వ్యవసాయేతర భూములకు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సమానంగా గజం చొప్పున నష్టపరిహారం చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు. తాము న్యాయం కోసం పలుమార్లు అధికారులను ఆశ్రయించినా సరైన స్పందన రాలేదని బాధితులు తెలిపారు. వారి విన్నపాలను స్వీకరించిన కలెక్టర్ పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి,బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులకు నివేదిక ఇవ్వాలని ఆదేశించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఏడవ వార్డు కౌన్సిలర్ గజవాడ నాగరాజు ,గ్రామస్తులు దోమకొండ రాములు, మద్దేల రమేష్, ఎర్రం నాగరాజు,పటేరి రాము, కాముని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్‌లో సత్తాచాటిన నిహారిక..



అభినందించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి పరిధిలోని బృందావన్ కాలనీలోని నిహారిక తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా జీహెచ్ఎంసీ కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దేవ్ కిక్ బాక్సింగ్ అకాడమీ నుంచి పూజారి హారిక ఢిల్లీలో జరిగిన కేడి జాదవ్ ఇండోర్ స్టేడియంలో 5వ ఇండియన్ ఓపెన్ ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ 2026లో సత్తా చాటింది. 42 కేజీలలో ఒక గోల్డ్ మెడల్,రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించింది. అలాగే ఫిబ్రవరి 20వ తేదీ నుంచి 21వ తేదీ వరకు జరిగిన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియం 2వ ఎడిషన్ చీఫ్ మినిస్టర్స్ కప్-2025 మైన మైనస్-42 కేజీ ఉమెన్స్ భాగంలో గోల్డ్ మెడల్ పథకం సాధించింది. రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ తెలంగాణ స్టేట్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ మైపాల్,కోచ్ నర్సింగ్ రావు సపోర్టు ఇలాంటి మెడల్స్ ఇంకెన్నో సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. హారిక దాదాపుగా రెండు సంవత్సరాల నుంచి దేవ్ కిక్ బాక్సింగ్ నర్సింగ్ రావు ఆధ్వర్యంలో ట్రైనింగ్ పొందుతూ ఇప్పటివరకు రెండు నేషనల్ మూడు స్టేట్ మ్యాచ్లో పాలుపంచుకుని మాస్టర్ సపోర్టు ఇలాంటి ఎన్నో మెడల్స్ సాధించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి సన్మానించి అభినందించారు. ఉన్నత శిఖరాలు చేరుకోవడానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని అదేవిధంగా వెన్నంటి ఉంటు నడిపిస్తున్న కోచ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో రమేష్ రెడ్డి, నరసింహ, మధుసూ దన్ రెడ్డి, సింహాద్రి,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీఎంబర్స్మెంట్ మీద స్పందించకపోతే విద్యార్థి లోకం తిరగబడుతుంది

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల



**హైదరాబాద్ :** ఫీజు రీఎంబర్స్మెంట్ రాలేదని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రేవంత్ రెడ్డి సర్కార్కు చీమకుట్టినట్టు కూడా లేదని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ విమ్మర్శించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, మేధావులు, ఎస్సీ ఎస్టీ సంఘాల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల. రేవంత్ రెడ్డిది బండరాయి లాంటి ప్రభుత్వం. మానవత్వం లేని ప్రభుత్వం. మనిషైతే ప్రాణం విలువ తెలుస్తుంది. భూములు అమ్మి డబ్బులు డిల్లీకి పంపిస్తున్నాడు. కేసీఆర్ లెక్కనే ఈ సీఎం చుట్టూ కూడా ల్యాండ్ మాఫియా తయారయ్యింది. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది. హైడ్రా భూమాఫియాకు కొమ్ము కాస్తుంది. చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి. దేనికైనా హద్దు పద్దు ఉంటుందన్నారు. గతంలో మాలాంటి ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలో మాట్లాడితే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ధర్నా చేసేవారు కొంత సంతోషపడేవారు. అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ఈ సమస్య పరిష్కరించండి అని వినతి పత్రాలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ధర్నాలలో అఖిలపక్ష నాయకులు మాట్లాడినా, సభలో ప్రతిపక్ష నాయకులు సమస్యలు లేవనెత్తినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదు అనడానికి సజీవ సాక్ష్యం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు. మీరు స్పందించకపోతే తెలంగాణ సమాజం తిరగబడుతుందని హెచ్చరిస్తున్నాను. ఫీజురెంబర్స్ మెంట్ బకాయిలు అనేవి కొద్ది మంది కాలేజీ యాజమాన్యాల సమస్య కాదు లక్షల మంది తల్లిదండ్రుల వేదన. ఫీజు కట్టలేదని కాలేజీలో అవమానం ఎదుర్కొని ఆత్మహత్యలు చేసుకున్న వారి దీన గాధ ఇది. మనిషి అనేటువంటి వాడికి తెలుస్తుంది ప్రాణం విలువ, బాధ అంటే ఏమిటి అని. ఈ ప్రభుత్వం మానవత్వం కోల్పోయి బండరాయి లెక్క మారింది. ఎన్నికల్లో హామీలు ఇస్తున్నప్పుడు నేను ఇన్ని డబ్బులు ఎక్కడి నుంచి తీసుకొస్తారు అని ప్రశ్నించాను.. ఆరోజు ఆయనకే తెలివి ఉందా మాకు లేదా అని దబాయించారు. హైదరాబాదులో తునక భూమి అమ్మితే వేలకోట్ల రూపాయలు వస్తాయి వచ్చిన హామీలను అమలు చేస్తానన్న వ్యక్తి రేవంత్ రెడ్డి. వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. తునకలు అమ్ముకుంటున్నారు.. ప్రభుత్వంలో ఉన్నట్టుగానే ఈ ముఖ్యమంత్రి చుట్టూ కూడా ల్యాండ్ బ్రోకర్లు, ల్యాండ్ మాఫియా తయారయ్యారు. ఎల్లమ్మబండలో ఉన్న ప్రభుత్వ భూమి ప్రైవేట్ భూమి అని సుప్రీంకోర్టులో నెగ్గింది అంటేనే వారితో ఈ ప్రభుత్వం ఎంతగా కొల్యూడ్ అయిందో అర్థమవుతుంది. దాని విలువ 7వేల కోట్లు. ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చేది 9 వేల కోట్లు.. ఎల్లమ్మ బండ భూమి అమ్మితే వచ్చేది 7వేల కోట్లు. నిజంగా ముఖ్యమంత్రి దమ్ముంటే ప్రజల పట్ల ప్రేమ ఉంటే నిజంగా సమస్యలు పరిష్కరించాలని ఉంటే ఎందుకు ఈ భూమిని బ్రోకర్లకు కట్టబెడుతున్నాడో సమాధానం చెప్పాలి. హైడ్రా వస్తే పేదల భూములు ఇల్లు పార్కులు కాపాడుతారు అనుకున్నాం ల్యాండ్ మాఫియా గుండెల్లో రైళ్లు పరిగెడతాయని అనుకున్నాం, కానే హైడ్రా ఈ ల్యాండ్ బ్రోకర్లకు అండగా నిలుస్తుంది. గాజుల రామారంలో దగ్గర సర్వేనెంబర్ ఏడులో 300 ఎకరాల భూమిలో 40 గజాల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూలగొట్టారు కానీ ల్యాండ్ మాఫియా చేతిలో ఉన్న భూమిని మాత్రం ముట్టలేదు. పేదల ఇల్లు కూలగొట్టి 15 వేల కోట్ల రూపాయల విలువగల భూమిని కాపాడామని ప్రకటన ఇచ్చుకోవడం నిస్సిగ్గుగా ఉంది. 5వేల కోట్ల పెట్టి గాంధీ విగ్రహాలు పెడతాను, లక్షన్నర కోట్లు పెట్టి మూసి ప్రక్షాళన చేస్తానని ముఖ్యమంత్రి చెప్తున్నారు.. అభ్యంతరం లేదు కానీ మా పిల్లల ఆత్మహత్యలు ఆపి, మా పిల్లలకు దూరమవుతున్న విద్య అందించిన తర్వాత మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి. చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి ఫైనాన్స్ సెక్రెటరీలు మా చేతిలో కూడా ఏమీ లేదుని చేతులెత్తేస్తున్నారు. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది. ముఖ్యమంత్రి కార్యాలయం ఆర్థిక మంత్రి చెప్పితే తప్ప బిల్లులు రాని పరిస్థితి ఉంది. ఈ రాష్ట్రం ఎటువైపు పోతుందో అర్థం చేసుకోవాలి. రిటైర్డ్ ఉద్యోగులకు వారు దాచుకున్న బెనిఫిట్స్ అందడం లేదు. కాంట్రాక్టు పని చేసిన వారు బిల్లులు రాక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కానీ బిల్లుల కోసం బ్రోకరిజం చేసే వాళ్ళు మాత్రం కోట్లకు పడగలెత్తుతున్నారు. డబ్బులు సంపాదించాలి కేంద్ర పార్టీకి పంపించాలి అనే జెండా తప్ప మరోటి లేదు. పిల్లి కళ్ళు మూసుకొని పాలు తాగినట్లుగా మీరు పనులు చేస్తున్నారు కానీ మీరు చేస్తున్నవన్నీ లెక్క రాసి పెడుతున్నాము. సందర్భం వచ్చినప్పుడు తెలంగాణ సమాజం సత్తా చూపిస్తుంది. దేనికైనా హద్దు పద్దు ఉంటుంది.. తెలంగాణ సమాజానికి మాయ చేయడం రాదు బరిగిసి కొట్లాడుతుంది. పాతబకాయిలు అని తప్పించుకుంటున్నారు పాత బకాయిలు ఉన్న ఇళ్ల బిల్లు, కరెంటు బిల్లు, నల్లాబిల్లును వసూలు చేయడం లేదా ? బకాయిలు ఎట్లా వసూలు చేసుకుంటున్నారో గతంలో ఉన్న బకాయిలను కూడా చెల్లించాలని జ్ఞానం మీ ప్రభుత్వానికి లేదా ? అధికారులారా మీరు బానిసలు లెక్క పనిచేయకండి. వాళ్లకంటే సోయి లేదు, ఐఏఎస్ అధికారులు మీరేనా చెప్పండి. మంచి పోస్టింగుల కోసం వాళ్ల దగ్గర బానిస లెక్క మారటం జుగుప్సాకరంగా ఉంది. తెలంగాణలో సామాన్య ప్రజలకు దిక్కు మొక్కు లేకుండా పోయింది. చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి. స్వామిబద్ధంగా న్యాయబద్ధంగా ధర్మపద్ధంగా పాలన జరగడం లేదు. ఇది మంచిది కాదు. తెలంగాణ తెచ్చుకుంది ఇందుకోసం కాదు. తెలంగాణ తెచ్చుకుంది ఆకలి కేకలు లేని ఆత్మహత్యలు లేని సమాజం కోసం. తెలంగాణ ప్రజలారా కొంతమంది సంఘాలు నాయకులు మాట్లాడినంత మాత్రాన ఈ సమస్య పరిష్కారం కాదు. మీరు కన్నెర్ర చేస్తేనే పరిష్కారం అవుతుంది. కర్రు కాల్చి వాత పెట్టే స్థాయికి రాకపోతే వీరు మారరు. ప్రజల కన్నీళ్లు పెడుతున్నప్పుడు రాజకీయ పార్టీలు కూడా బయటకు వచ్చి ప్రజల అవసరాల కోసం కొట్లాడాలని పిలుపు నిచ్చారు.. మీరు చేస్తున్న ఈ ఉద్యమానికి నా సంపూర్ణ మద్దతు ఉంటుందనీ ఈటల రాజేందర్ అన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల కంటైనర్ పట్టివేత..



**రాజేంద్రనగర్,ఫిబ్రవరి24(సూర్యరేఖ)** అక్రమంగా పశువులను కంటైనర్ లో కబేళాలకు తరలిస్తుండగా గోరక్షదళ్ సభ్యులు అడ్డుకున్నారు. ఈ ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. శంషాబాద్ వైపు నుంచి కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న దాదాపు 30 వరకు గోవులను గోరక్ష దళ్,బజరంగ్ దళ్ సభ్యులు గోవులను కాపాడారు. గోవులను అక్రమంగా కంటైనర్ వాహనంలో తరలిస్తున్నారనే సమాచారంతో గోరక్షక్ దళ్,బజరంగ్ దళ్ సభ్యులు కంటైనర్ వాహనాన్ని శివరాంపల్లి నుంచి ఆరాంఘర్ వరకు ఫాలో చేశారు. గోరక్షక్ సభ్యుల నుంచి తప్పించుకునేందుకు కంటైనర్ డ్రైవర్ ముందు వెళ్తున్న కారును ఢీకొట్టాడు. దీంతో రెండు వాహనాలు ఆరాంఘర్ పిల్లర్ నెంబర్ 311వద్ద నిలిచిపోయాయి. దీంతో ఆరాంఘర్ చౌరస్తాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కంటైనర్ డ్రైవర్ తప్పించుకునే ప్రయత్నం చేయగా గోరక్షక్ దళ్ సభ్యులు పట్టుకుని చితకబాదారు. అత్తాపూర్ పోలీసులు వాహనాన్ని ఠాణాకు తరలించి అక్కడి నుంచి జీయగూడ గోశాలకు తరలించారు. గోవులను తరలిస్తున్న వారిపై గోరక్షక్ దళ్ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గోవుల అక్రమ తరలింపు పై కేసు నమోదు చేసినట్లు అత్తాపూర్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు.

## ఇంటర్, 10వ తరగతి పరీక్షలను పకడిబందిగా నిర్వహించాలి

**సీఎస్ కె.రామ కృష్ణ రావు**

నేటి నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణపరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి.ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి.పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.. ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ. నేటి నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించాలని స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఎవరికీ సెల్ ఫోన్ తీసుకుని రావడానికి అనుమతి లేదని, సీసీ కెమెరాల సమక్షంలోనే ప్రశ్నాపత్రాలు సీల్ ఓపెన్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని, అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు.

## బఫర్ జోన్ పేరుతో ఇండ్ల తొలగింపును ఆపాలి

**సీపీఐ (ఎమ్ఎల్) సీపీ రెడ్డి పార్టీ**

**జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ డిమాండ్**

**హైదరాబాద్ :** మూసి సుందరీకరణలో భాగంగా బఫర్ జోన్ పేరుతో పేదల ఇండ్లను కూల్చాడ నీ తక్షణమే నిలిపి వేయాలని సీపీఐ ( ఎమ్ ఎల్) సీపీ రెడ్డి పార్టీ జాతీయ కార్యదర్శి మల్లేపల్లి ప్రభాకర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం న్నీ డిమాండ్ చేశారు ఈ మేరకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు ' మూసి నది మురికి కూపంగా మారిన నేపద్యంలో ప్రక్షాళన, నిజమైన నిజమైన పునర్జీవం జరగాలని హైదరాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు,కానీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను చూస్తుంటే ప్రక్షాళన కంటే సుందరీకరణ,రియల్ ఎస్టేట్,టూరిజం వ్యాపారికరనే కె ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం అవుతున్నది అని మూసి నదికి ఇరు వైపుల 50 మీటర్ల వరకు " బఫర్ జోన్" పేరుతో దశద్బులుగా నివసిస్తున్న ప్రజల ఇండ్లను తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధపడటం అన్యాయమైనది , ప్రభుత్వ అనుమతులతో నిర్మించుకున్న ఇండ్లను ఇపుడు అక్రమంగా ఎలా ప్రకటిస్తారు? బఫర్ జోన్ లో ఉంటే గతంలో అనుమతులు ఎలా ఇచ్చారు? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఏక పక్షంగా కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధం అని పేర్కొన్నారు, మూసి నది వరదలతో ఏనాడు మునిగి పోనీ బస్తీలు,కాలనీలను ఈ పుడు తొలగించాల్సిన అవసరం ఏమొచ్చింది? గరిష్ట నది ప్రవాహ మట్టం వివరాలను ఎందుకు ప్రజలకు వెల్లడించడం లేదు? అని నిలదీశారు" గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ ' రీ వర్ ఫ్రోంట్ డెవలప్మెంట్" పేర్లతో పేద ప్రజల ను నిరశ్రేయుల్ని చేసి, ఆ భూములను ,టూరిజం,ప్రవేట్ ప్రాజెక్టు లకు కట్ట బట్టే ప్రయత్నని విరమించుకోవాలని డిమాండ్ చేశారు, గుజరాత్ లోని సబర్మతి నది అభివృధి నమూనతో వేలాది పేదలను అక్కడ నుండి తరిమేసి నారు,అక్కడి పరిస్థితి హైదరాబాద్ ప్రజల కు రాబోతున్నది కావున రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెన్నకి తీసుకోవాలని డిమాండ్ చేశారు ,ఆ ప్రాజెక్ట్ డీ పి ఆర్ , ఎమ్ ఎఫ్ ఎల్ వివరాలను బహిర్గతం చెయ్యాలని కోరారు మూసి నది పరివాహక ప్రజల శాశ్వత పరిష్కారం తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షం లో మూసి బాదితుల పక్షాన ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు

## డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట :** రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన 'ఎరైవ్ అలైవ్ ' 2వ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో, టాక్సీ మరియు పోలీస్ వాహన డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమని, ముఖ్యంగా డ్రైవర్లకు కలర్ బ్లైండ్, వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం జరుగుతుంది అని అలాంటి వారికి చికిత్స ద్వారా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకొని తగిన జాగ ముఖ్యంగా డ్రైవర్లకు సమస్యలు లేకుండా కంటి చూపు సక్రమంగా ఉండటం అత్యవసరమని తెలిపారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని చెప్పారు. జిల్లా



# ఆ సంఘటన నన్ను ఎంతగానో గాయపరిచింది..

తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో వరుస విజయాలతో దూసుకుపోతుంది యంగ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్. తాజాగా ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. బ్లాక్ బస్టర్ హిట్ 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో జరిగిన ఒక సంఘటన తనను ఎంతగా కలచివేసిందో ఆమె వివరించారు. 'కార్తికేయ-2' షూటింగ్ సమయంలో సెట్స్‌లో ఒక మేకపిల్ల ఉండేదని, దానితో తాను ఎంతో ఇష్టంగా ఆడుకునేదాన్ని అని అనుపమ తెలిపారు. "ఆ మేకపిల్లతో గడపడం నాకు చాలా సంతోషాన్ని ఇచ్చేది. అయితే ఒకరోజు షూటింగ్ గ్యాప్‌లో మాకు మటన్ బిర్యానీ వడ్డించారు. నేను తింటున్న సమయంలో నా అసిస్టెంట్ నా దగ్గరకు వచ్చి నవ్వుతూ.. 'మేడం, మీరు ఇప్పుడు తింటున్నది మీరు ఇందాక ఆడుకున్న మేకపిల్లనే' అని చెప్పాడు" అంటూ ఆనాటి చేదు జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు. అసిస్టెంట్ చెప్పిన మాట వినగానే తాను ఒక్కసారిగా షాక్‌కు గురయ్యానని, వెంటనే వాంతులు చేసుకున్నానని అనుపమ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘటన తనను ఎంతగా గాయపరిచిందంటే.. అప్పటి నుంచి తాను మటన్ ముట్టుకోవడమే మానేశానని తెలిపారు. దాదాపు కార్తికేయ-2 సమయం నుంచి ఇప్పటి వరకు మటన్ జోలికి వెళ్ళలేదని, అయితే ఇటీవల కాలంలోనే మళ్ళీ నెమ్మదిగా తినడం ప్రారంభించానని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ విషయం తెలుసుకున్న వారంతా.. మూగజీవాల పట్ల ఆమెకు ఉన్న ప్రేమే ఆమెను అన్ని ఏళ్లపాటు మటన్‌కు దూరంగా ఉంచిందని, అనుపమ సున్నిత మనస్తత్వాన్ని మెచ్చుకుంటున్నారు. ఇక అనుపమ సినిమాల విషయానికొస్తే.. ఇటీవల 'లాక్‌డౌన్' సినిమాతో అలరించిన అనుపమ, ప్రస్తుతం 'క్రేజీ కళ్యాణం' అనే సినిమాలో నటిస్తున్నారు.



## అత్యంత తక్కువ టికెట్ ధరకు హే బల్‌వంత్

కొన్ని సంవత్సరాల వెనక్కి వెళ్లినట్లయితే తెలుగు సినిమా పరిశ్రమలో టికెట్ ధరలు కాస్త తక్కువగా ఉండేవి. అలాగే ఓటీటీల వెసులుబాటు కూడా లేదు.దానితో పెద్ద ఎత్తున ఫ్యామిలీ ఆడియన్స్, యూత్, కామన్ ప్రేక్షకులు కూడా సినిమాను థియేటర్కు వెళ్లి చూసేవారు. దానితో కాస్త మంచి సినిమాలకు సూపర్ వసూళ్లు దక్కడం, యావరేజ్ సినిమాలు కూడా బ్రేక్ ఈవెన్ ను కంప్లీట్ చేసుకునేవి. కానీ కొన్ని సంవత్సరాలుగా స్టార్ హీరోల సినిమాలకు టికెట్ ధరలను భారీగా పెంచుతున్నారు. అలాగే కొంచెం క్రేజ్ ఉన్న సినిమాల టికెట్ ధరలను కూడా అలాగే పెంచేస్తున్నారు. ఇక సినిమా విడుదల అయ్యి నెల తిరగకుండానే ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. దానితో చాలామంది ప్రేక్షకులు అంత డబ్బు పోసి సినిమాను థియేటర్కు వెళ్లి చూడాలా? నెల రోజుల్లోనే ఇంట్లో అంతా కలిసి చూడొచ్చు అనే అభిప్రాయానికి వచ్చేసారు. దానితో స్టార్ హీరోల సినిమాలకు బ్లాక్బస్టర్ టాక్ వచ్చిన సందర్భంలో, మరికొన్ని సినిమాలకు మాత్రమే పెద్ద ఎత్తున కలెక్షన్లు వస్తున్నాయి. చాలా చిత్రాలు బ్రేక్ ఈవెన్ కావడం కష్టంగా మారింది. దానితో చిన్న సినిమాల నిర్మాతలు కొత్త స్ట్రాటజీతో ముందుకు వస్తున్నారు. తమ సినిమాను అత్యంత తక్కువ టికెట్ ధరకు చూడండి అని ఆఫర్లు ఇస్తున్నారు. తాజాగా ఇదే ఫార్ములాను సుహాస్, శివానీ నాగారం జంటగా గోపి అచ్చర దర్శకత్వంలో రూపొందిన హే బల్‌వంత్ మూవీ యూనిట్ కూడా ఫాలో అయ్యింది. తాజాగా ఈ మూవీ బృందం వారు 99 రూపాయలకే రెండు తెలుగు రాష్ట్రాల్లోని మేజర్ స్క్రీన్లలో ఈ సినిమాను ప్రదర్శిస్తున్నట్లు, తక్కువ టికెట్ ధరకు ఈ సినిమాను చూసి ఎంజాయ్ చేయండి అని ఆఫర్ను ఇచ్చారు. మరి ఈ ఆఫర్ సినిమా వసూళ్లపై ఏ స్థాయి ప్రభావాన్ని చూపిస్తుందో చూడాలి.



# ఆ సమయంలో మళ్ళీ ఎవరినైనా నమ్ముతానని అనుకోలేదు..

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేశారు. గత కొద్ది కాలంగా ఇండస్ట్రీకి దూరంగా ఉన్న ఆమె 'మా ఇంటి బంగారం' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.ఈ మూవీ పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో.. తాజాగా, ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె తన వ్యక్తిగత జీవితం గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా నాగచైతన్యతో విడాకుల తర్వాత తన పరిస్థితి ఎలా ఉండేదో, రాజ్ నిడిమోరు పరిచయం తనను ఎలా మార్చిందో ఆమె వివరించారు. "నేను విడాకులు తీసుకున్న సమయంలో చాలా కుంగిపోయాను. నా చుట్టూ ఒక గోడ కట్టుకుని ఎవరినీ రానివ్వలేదు. మళ్ళీ ఎవరినైనా నమ్ముతానని లేదా వేరొకరిపై ఆధారపడతానని అస్సలు ఊహించలేదు. కానీ, రాజ్ అందించిన ప్రేమను, స్నేహాన్ని స్వీకరించే మనస్తత్వం నాకు ఉండటం నా అదృష్టం. రాజ్ లాంటి వ్యక్తి నా జీవితంలో ఉండటం వల్ల నేను ఇప్పుడు ఒక మంచి మనిషిగా మారాను" అని సమంత ఎమోషనల్ అయ్యారు. తనలో వచ్చిన ఈ సానుకూల మార్పును అందరూ గమనిస్తున్నారని, తన పాత స్నేహితురాలు కూడా ఈ విషయాన్ని నేరుగా చెప్పారని సమంత పేర్కొన్నారు. విడిపోయిన ప్రారంభ రోజుల్లో చాలా లో-ఫేజ్‌లో ఉన్న తనకు, రాజ్‌తో ఏర్పడిన స్నేహం జీవితం పట్ల ఉన్న నమ్మకాన్ని మార్చేసిందని ఆమె వెల్లడించారు. 2021లో 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' సెట్స్‌లో వీరిద్దరికీ పరిచయం ఏర్పడగా, అది కాలక్రమేణా బలపడి గతేడాది వివాహ బంధానికి దారితీసింది. పెళ్లి చేసుకుని వివాహ బంధంలోకి అడుగుపెట్టిన ఈ జంట తమ పర్సనల్ లైఫ్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు.



# అన్నం పెట్టే ఇండస్ట్రీని గౌరవించండి

టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలిగి, ప్రస్తుతం బాలీవుడ్‌లోనూ బిజీగా ఉన్న రకుల్ ప్రీత్ సింగ్, తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని నటుల బాధ్యతలపై చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.ఒక నటిగా తన వృత్తి పట్ల తనకు ఎంత గౌరవం ఉందో చెబుతూ, భాష తెలియకుండా నటించే వారిపై ఆమె పరోక్షంగా చురకలు వేశారు. చాలామంది నటీనటులు ఇతర భాషల్లో నటించేటప్పుడు డైలాగులకు బదులుగా కేవలం అంకెలు (1, 2, 3) లేదా 'అఆ' లు చెబుతూ మేనేజ్ చేస్తుంటారు. దీనిపై రకుల్ స్పందిస్తూ.. "నేను స్వతహాగా మోసగత్తెను కాదు. సెట్స్‌లో 1, 2, 3 లేదా అ ఆ అని చెప్పి నా లైన్లను నేను పూర్తి చేయలేను. ఒక పరిశ్రమ మనకు అన్నం పెడుతున్నప్పుడు మనం దాన్ని గౌరవించాలి. మనకు ఇంత ప్రేమను ఇస్తున్నప్పుడు.. కనీసం ఆ భాషను నేర్చుకోవడం మనం చేయాల్సిన కనీస బాధ్యత" అని ఆమె స్పష్టం చేశారు. తనకు ఎలాంటి పాత్రలు చేయాలని ఉందనే విషయంపై రకుల్ మాట్లాడుతూ.. "ఒక నటిగా నాకు విభిన్నమైన, ముఖ్యంగా నెగటివ్ రోల్స్ చేయడమంటే చాలా ఇష్టం. అది చాలా ఆకర్షణీయంగా అనిపిస్తుంది. అయితే ఇందులో ఒక సమస్య ఉంది. మీరు ఒకసారి నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపిస్తే, మేకర్స్ మిమ్మల్ని మళ్ళీ 'గర్ల్ నెక్స్ట్ డోర్' (పక్కింటి అమ్మాయి) పాత్రల్లో చూడటానికి ఇష్టపడరు" అని తన ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నటిగా పరిపూర్ణత కోసం తాను పడే తపనను వివరించిన రకుల్, భాష ఏదైనా సరే అందులో లీనమై నటించడమే తన విజయ రహస్యమని చెప్పుకొచ్చారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,